

టీడీపీ నుంచి బాధ్యతగల నాయకుడు ఎదుగుతున్నారు

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



క్రెచ్ వర్కర్ల వేతనాలను పెంచండి

ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 20 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08 సోమవారం 16-03-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## గ్రామీణ మహిళలు ఉద్యోగార్థులు కాదు.. ఉద్యోగ సృష్టికర్తలు కావాలి : మంత్రి సీతక్క

భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైంది

ఆదివాసీ కుటుంబం నుంచి ప్రజాసేవలోకి..



హైదరాబాద్: బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాల ఫలితమని మంత్రి సీతక్క అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తెలంగాణ వార్తలు దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన

## మాట ఇచ్చాం.. పనులు చేస్తాం.. గిరిజనులకు పవన్ కల్యాణ్ భరోసా!

'గిరిజనులతో మాటామంతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు

- ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది
- 'డోలి మోత'లతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామం నుంచి మర్పు మొదలు కావాలి
- మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే 460 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాం
- సుమారు 3 వేల గ్రామాలకు తాగు నీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు



అమరావతి: ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పాడేరు నియోజకవర్గం, నందిగరువు గ్రామంలో శనివారం నిర్వహించిన 'గిరిజనులతో మాటామంతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'డోలి మోత'లతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామం నుంచి మర్పు మొదలు కావాలని, అందుకే ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'సమస్యలు ఏవైనా రాత్రికి రాత్రే పరిష్కారం కావు, కానీ పరిష్కరించాలనే సంకల్పం మాకుంది. ప్రధానమంత్రి నిధులతోనే ఈ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం సాధ్యమైంది. గత ప్రభుత్వంలో ఈ నిధులు ఏమయ్యాయో మీరు నాయకులను నిలదీయాలి. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే 460 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాం, పార్టీలతో సంబంధం లేకుండా నిధులు కేటాయిస్తున్నాం. నాయకులకు ఈ ప్రాంతాలకు రావాలంటేనే భయం, కానీ నేను ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని కాబట్టి

## యుద్ధ ప్రభావం ప్రజలపై పడకుండా మేం చూస్తుంటే, కాంగ్రెస్ భయాందోళనలు సృష్టిస్తోంది: మోదీ తీవ్ర ఆగ్రహం

జాతీయ ప్రయోజనాల విషయంలో

ఆ పార్టీ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.


నిరాశతో దుస్తులు చించుకోవడం తప్ప వారికి మిగిలిందేమీ లేదు

అబద్ధాలు చెప్పి ప్రజలను ఎలా తప్పుదారి పట్టించాలో తెలుసని ఎద్దేవా చేశారు

అసోం ప్రజలు ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీని ఎప్పుడో తరిమి కొట్టారని కితాబిచ్చారు.


ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధానికి సంబంధించి భారతీయుల్లో ఆందోళనలు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంద



### సీఎం రేవంత్ రెడ్డిని ఇఫ్తార్ విందుకు ఆహ్వానించిన మంత్రి అజారుద్దీన్

## గ్యాస్ కష్టాలు: పనుల్లేక సొంతూళ్లకు వలస కూలీలు



తిరువనంతపురం: దేశాన్ని ఎల్పీజీ కొరత అతలాకుతలం చేస్తోంది. వంట గ్యాస్ దొరక్క వందలాది హోటళ్లు, రెస్టారెంట్లు మూతపడటంతో మరో పెను సంక్షోభం తెరపైకి వచ్చింది. ఉపాధి కోల్పోయిన వేలాది మంది వలస కార్మికులు తమ సొంత రాష్ట్రాలకు తిరుగుపయనం అవుతున్నారు. కేరళలోని హోటల్ రంగం ప్రధానంగా పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కూలీలపైనే ఆధారపడి నడుస్తోంది. ప్రస్తుతం ఆయా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటం, మరోవైపు రంజాన్ పండుగ

## మోదీపై మరోసారి ప్రేమ కురిపించిన ట్రంప్.. త్వరలో భారత్‌కు వస్తానని సందేశం



ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నారు. భారత్, భారత ప్రజల పట్ల తనకున్న ప్రేమను వ్యక్తం చేస్తూ, త్వరలోనే దేశంలో పర్యటించే అవకాశం ఉందని సూచనప్రాయంగా తెలిపారు. ఇండియా టుడే కాన్‌క్లేవ్ 2026 సదస్సులో ట్రంప్ పంపిన ఈ సందేశాన్ని అమెరికాకు చెందిన మితవాద కార్యకర్త,

## అప్పర్ కృష్ణా ప్రాజెక్టు ఏపీపై పోరుకు కర్ణాటక వ్యూహం



- ★ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేవనెత్తుతున్న అభ్యంతరాలను బలంగా ఎదుర్కొనేందుకు కర్ణాటక సిద్ధమైంది
- ★ మార్చి 17న ఢిల్లీలో రాష్ట్ర ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు జలవనరుల శాఖ మంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు
- ★ శనివారం బాగల్‌కోట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.
- ★ "ట్రైబ్యునల్ ఆదేశాల మేరకే మాకు కేటాయించిన నీటి వాటాను వినియోగించు కోవడానికి ప్రాజెక్టు పనులు చేస్తున్నాం

# బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

- గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష
- రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశా
- రాష్ట్రంలో గ్యాస్ సరఫరాను పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు
- గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు



హైదరాబాద్, : గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. అయితే కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో కొంత ఇబ్బంది ఉన్నట్లు వెల్లడించారు. ఇవాళ ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరాను పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 811 ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా

## ఏపీలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి



- తాడేపల్లిలో లక్ష్మీపార్వతి మీడియా సమావేశంలో మాట్లాడారు
- కూటమి అధికారంలోకి వచ్చాక మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి
- హహిళలపై ఎమ్మెల్యేలే అత్యాచారాలు చేస్తున్నారని ఆమె అన్నారు

## అమరావతి గ్రామాల్లో సౌకర్యాలపై మంత్రి నారాయణ కీలక ప్రకటన



రాజధాని గ్రామాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు

గ్రామస్థుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి

ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో సుమారు 30,000 మంది కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారు

## ఫలించిన దౌత్యం.. హార్ముజ్ దాటనున్న మరిన్ని భారత ట్యాంకర్లు



భారత నౌకలకు త్వరలోనే సురక్షిత మార్గం లభిస్తుందని ఇరాన్ రాయబారి మహ్మద్ ఫతాలీ శుక్రవారం సూచించారు ఈ నౌకల భద్రతను కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ నిశితంగా పర్యవేక్షిస్తోంది

## గ్యాస్ సరఫరా, వినియోగంపై పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు



గ్యాస్ సిలిండర్ల బుకింగ్ ఇకపై తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారానే

ఇప్పటికే 88 శాతం మంది వినియోగదారులు ఓటీపీ ద్వారా సిలిండర్లు తీసుకుంటున్నారు

ఆసుపత్రులు, హాస్టళ్లు, గృహ అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని పయ్యావుల కేశవ్ తెలిపారు

# ఫలించిన దౌత్యం..

## హోర్ముజ్ దాటనున్న మరిన్ని భారత ట్యాంకర్లు

ఢిల్లీ: మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నడుమ హోర్ముజ్ జలసంధిలో భారత నౌకలకు మార్గం సుగమమైంది. ఇప్పటికే రెండు ఎల్పీజీ నౌకలు ఈ ప్రాంతాన్ని సురక్షితంగా దాటిన నేపథ్యంలో, మరిన్ని భారత ట్యాంకర్లు ఈ కీలక జలమార్గాన్ని దాటేందుకు సిద్ధంగా ఉన్నాయని విశ్వసనీయ వర్గాలు శనివారం తెలిపాయి. భారత నౌకలకు సురక్షిత మార్గాన్ని కల్పిస్తామని ఇరాన్ హామీ ఇవ్వడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ మధ్య జరిగిన ఉన్నత స్థాయి చర్చల ఫలితంగా ఈ రవాణాకు మార్గం సుగమమైంది. ప్రభుత్వ రంగ సంస్థ షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెందిన 'శివాలిక్', 'నందా దేవి' అనే రెండు చమురు ట్యాంకర్లు ఇప్పటికే భారత్‌కు బయల్దేరాయి. మరో రెండు రోజుల్లో అవి ముంద్రా లేదా కాండ్లా పోర్టుకు చేరుకునే అవకాశం ఉంది. 'శివాలిక్' నౌకకు భారత నౌకాదళం భద్రత కల్పిస్తోంది. 'నందా దేవి' నౌక 46,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీతో వస్తోంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీఎస్) మార్చి 12 నాటి సమాచారం ప్రకారం, పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో మొత్తం 28 భారత నౌకలు ఉన్నాయి. వీటిలో 778 మంది భారత సిబ్బంది ఉన్నారు. ఈ నౌకల్లో సుమారు 2.15 లక్షల టన్నుల ఎల్ఎన్జీ, 4.15 లక్షల టన్నుల ఎల్పీజీ, 17.5 లక్షల టన్నుల ముడి చమురు ఉంది. ఈ నౌకల భద్రతను కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ నిశితంగా పర్యవేక్షిస్తోంది. ప్రపంచంలోని చమురు, గ్యాస్ ఎగుమతుల్లో 20 శాతం హోర్ముజ్ జలసంధి గుండానే జరుగుతాయి. ఈ నేపథ్యంలో ఇక్కడి ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతాయి. భారత నౌకలకు త్వరలోనే సురక్షిత మార్గం లభిస్తుందని ఇరాన్ రాయబారి మహ్మద్ ఫతాలీ శుక్రవారం సూచించిన సంగతి తెలిసిందే.

## గ్యాస్ కష్టాలు: పనుల్లేక సొంతూళ్లకు వలస కూలీలు

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం ఆయా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటం, మరోవైపు రంజాన్ పండుగ దగ్గరపడుతుండటంతో వీరంతా ముందస్తుగానే ఇళ్లకు తరలి వెళుతున్నారు. సాధారణంగా ఎన్నికల సమయానికి వారం ముందు వెళ్లే వీరు, ఇప్పుడు గ్యాస్ కొరత వల్ల హోటళ్లు మూతపడటంతో పనులు లేక ముందుగానే సొంతూళ్లకు తరలివెళ్లిపోతున్నారు. 'ఎల్పీజీ సంక్షోభం మధ్య చిన్న తరహా హోటల్ యజమానులు తమ సిబ్బందిని కాపాడుకోలేకపోతున్నారు. ఒక్కసారి వీరు తమ గ్రామాలకు వెళ్తే మళ్లీ రెండు మూడు నెలల వరకు తిరిగి రారు. ఇది కేరళలోని అన్ని రంగాలపై ప్రభావం చూపుతుంది' అని కేరళ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి. జయపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. కేరళలోని వలస కార్మికులలో సుమారు 50 శాతం మంది ఎన్నికలు జరగబోయే బెంగాల్, అస్సాం ప్రాంతాల వారేనని గణాంకాలు చెబుతున్నాయి. కొందరు యజమానులు గ్యాస్‌కు బదులు ఇతర ఇంధనాలను వాడుతూ పనివారిని ఆపే ప్రయత్నం చేస్తున్నా, పరిస్థితులు ఆశాజనకంగా లేవు. తిరువనంతపురంలోని ప్రముఖ మాల్స్‌కు సిబ్బందిని సరఫరా చేసే ఏజెన్సీల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. గతంలో 25 మంది పనిచేసే చోట ఇప్పుడు కేవలం ఐదుగురు మాత్రమే మిగిలారు. ప్రస్తుతానికి స్థానిక మహిళలతో పనులు కానిస్తున్నా, వలస కూలీలు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. గ్యాస్ సమస్య త్వరగా పరిష్కారం అయితేనే కేరళ ఆతిథ్య రంగం తిరిగి కోలుకునే అవకాశం ఉంది.

## మోదీపై మరోసారి ప్రేమ కురిపించిన ట్రంప్..

# త్వరలో భారత్‌కు వస్తానని సందేశం

మొదటి పేజీ తరువాయి

ఇండియా టుడే కాన్‌క్లేవ్ 2026 సదస్సులో ట్రంప్ పంపిన ఈ సందేశాన్ని అమెరికాకు చెందిన మితవాద కార్యకర్త, ట్రంప్ విధేయురాలు లారా లూమర్ చదివి వినిపించారు. ఈ సదస్సులో పాల్గొన్న లారా లూమర్, తాను వేదికపైకి రావడానికి సుమారు గంట ముందు అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడానని సభికులకు తెలిపారు. ఈ సందర్భంగా ట్రంప్ చెప్పిన మాటలను ఆమె యథాతథంగా వివరించారు. "నాకు ఇండియా అంటే చాలా ఇష్టం. నేను మోదీని ఎంతగానో ఇష్టపడతానని దయచేసి వారికి తెలియజేయండి. ప్రధాని మోదీ ఒక అద్భుతమైన నాయకుడు, నా మంచి స్నేహితుడు. త్వరలోనే మరో పర్యటన కోసం నేను కచ్చితంగా భారత్‌కు వస్తానని భారత ప్రజలకు చెప్పండి" అని ట్రంప్ తనతో అన్నట్లు లూమర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ సంబంధాలు, ప్రపంచ రాజకీయాలపై చర్చ జరుగుతున్న ఈ సదస్సులో లూమర్ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షించాయి. ట్రంప్, మోదీ మధ్య ఉన్న బలమైన స్నేహబంధాన్ని ఈ సందేశం మరోసారి స్పష్టం చేసింది. గతంలో అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీ మధ్య ఉన్న స్నేహం ప్రపంచవ్యాప్తంగా పలుమార్లు చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ముఖ్యంగా 2020లో ట్రంప్ భారత పర్యటన సందర్భంగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో లక్షలాది మంది ప్రజల మధ్య నిర్వహించిన 'నమస్తే ట్రంప్' కార్యక్రమం వారిద్దరి మధ్య ఉన్న వ్యక్తిగత బంధానికి నిదర్శనంగా నిలిచింది. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, రక్షణ, వ్యూహాత్మక భాగస్వామ్యం వంటి రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకుంటూ ఇరువురు నేతలు పలు సందర్భాల్లో ఒకరిపై ఒకరు ప్రశంసలు కురిపించుకున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని ఇఫ్తార్ విందుకు

# ఆహ్వానించిన మంత్రి అజారుద్దీన్

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఇఫ్తార్ విందుకు ఆహ్వానించారు. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో మార్చి 15వ తేదీన ఈ విందును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని కలిసి ఆయన వ్యక్తిగతంగా ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ స్పందిస్తూ, "గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఈ పవిత్ర రంజాన్ మాసంలో మార్చి 15న జరిగే ఇఫ్తార్ విందుకు ఆహ్వానించాను. ఈ పవిత్ర సమయం అందరిలో శాంతి, కృతజ్ఞత, ఐక్యతను తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను," అని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తారు. సూర్యాస్తమయం తర్వాత ఉపవాసాన్ని విరమించే ప్రక్రియనే ఇఫ్తార్ అంటారు. ఈ మాసంలో నాయకులు, ప్రముఖులు మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగానే మంత్రి అజారుద్దీన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

## యుద్ధ ప్రభావం ప్రజలపై పడకుండా మేం చూస్తుంటే, కాంగ్రెస్ భయాందోళనలు సృష్టిస్తోంది: మోదీ తీవ్ర ఆగ్రహం

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావం మనపై ఉందని, ఒక విధంగా యుద్ధం లాంటి పరిస్థితి కనిపిస్తోందని, ఇలాంటి తరుణంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా కేంద్ర ప్రభుత్వం సమర్థవంతంగా ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ దేశంలో, ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. అసోంలోని సిల్చార్‌లో ప్రధానమంత్రి పర్యటించారు. ఇక్కడ నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధానికి సంబంధించి భారతీయుల్లో ఆందోళనలు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. జాతీయ ప్రయోజనాల విషయంలో ఆ పార్టీ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో భయాందోళనలు సృష్టించి తనను వేధించాలని చూస్తున్నారని అన్నారు. మనదేశ అభివృద్ధిని జీర్ణించుకోలేని శక్తుల చేతుల్లో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారుతోందని ఆరోపించారు. అసోం ప్రజలు ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీని ఎప్పుడో తరిమి కొట్టారని కితాబిచ్చారు. రానున్న ప్రతి ఎన్నికల్లో ప్రతి రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతుందని అన్నారు. అసోం పట్ల లేదా దేశం పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కానీ మోదీని ఎలా విమర్శించాలో, అబద్ధాలు చెప్పి ప్రజలను ఎలా తప్పుదారి పట్టించాలో తెలుసని ఎద్దేవా చేశారు. కొద్దిరోజుల క్రితం ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సులో యూత్ కాంగ్రెస్ నాయకులు చొక్కాలు విప్పి నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కూడా ప్రధాని స్పందించారు. వారి చర్యను యావత్ దేశం ఖండించిందని అన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ పార్టీ దేశం పైనే దాడికి దిగిందని మండిపడ్డారు. నిరాశతో దుస్తులు చించుకోవడం తప్ప వారికి మిగిలిందేమీ లేదని అన్నారు.

# గ్యాస్ సరఫరా, వినియోగంపై పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్రంలో గ్యాస్ సరఫరా, వినియోగానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్ ఇకపై తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారానే జరగాలని, దీనివల్ల బ్లాక్ మార్కెటింగ్‌ను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే 88 శాతం మంది వినియోగదారులు ఓటీపీ ద్వారా సిలిండర్లు తీసుకుంటున్నారని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ప్రభుత్వం, గ్యాస్ కంపెనీలు కఠిన చర్యలు తీసుకుంటాయని హెచ్చరించారు. గ్యాస్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల గడువు విధించినట్టు తెలిపారు. డబుల్ సిలిండర్ ఉన్న వారికి 32 రోజుల చొప్పున రీఫిల్ బుకింగ్‌పై పరిమితి విధించినట్లు మంత్రి వివరించారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల వల్ల గ్యాస్ సరఫరాలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ... ఆసుపత్రులు, హాస్టళ్లు, గృహ అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని పయ్యావుల కేశవ్ తెలిపారు. దేశీయంగా గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రిఫైనరీలను ఆదేశించిందని, ప్రస్తుతం 10 నుంచి 20 శాతం వరకు ఉత్పత్తి మన దేశంలోనే జరుగుతోందని వెల్లడించారు. హోటల్ అసోసియేషన్లతో కూడా చర్చలు జరుపుతున్నామని, వారు బొగ్గుతో నడిచే తందూరి బట్టీల వంటి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారని చెప్పారు. సోలార్ కుకింగ్ విధానాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, ప్రధాన ఆలయాల్లో ఇప్పటికే స్టీమ్ కుకింగ్ అమలులో ఉందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో గ్యాస్ ధరలు పెరగకుండా ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. సోమవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఆర్టీజీఎస్ ద్వారా అన్ని బృందాలతో సమావేశమై గ్యాస్ సరఫరా పరిస్థితిని సమీక్షించనున్నారని వెల్లడించారు. అధిక ధరలు వసూలు చేసే హోటళ్లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# గ్రామీణ మహిళలు ఉద్యోగార్థులు కాదు.. ఉద్యోగ సృష్టికర్తలు కావాలి : మంత్రి సీతక్క

మొదటి పేజీ తరువాయి



తెలంగాణ వార్తలు దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన 'షీ స్పార్క్స్ 2026 ' కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) శనివారం పాల్గొని ప్రసంగించారు. ఓ జాతీయ మీడియా సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీ ఐఐటీలో జరిగిన కార్యక్రమంలో తన జీవితం, మంత్రిగా తీసుకున్న కీలక నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన పలు ప్రశ్నలకు తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

ఆదివాసీ కుటుంబం నుంచి ప్రజాసేవలోకి..

ఈ సందర్భంగా సమాజంలో మార్పు తీసుకురావడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. వివిధ రంగాల్లో ముందుకు సాగుతున్న మహిళా నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన నిర్వాహకులను ఆమె అభినందించారు. వ్యాపారవేత్తలు, పరిశోధకులు, ఐటీ నిపుణులు, రచయితలు, కళాకారులు, పరిపాలనాధికారులు వంటి అనేక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలు ఈ సమావేశంలో పాల్గొనడం ప్రేరణనిచ్చే విషయమని అన్నారు. ఇలాంటి వేదికలు మహిళల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. తాను రాజకీయ కుటుంబం నుంచి రాలేదని, ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రజాసేవలోకి వచ్చానని మంత్రి గుర్తుచేశారు. ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన తన జీవితం తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెరిగి ప్రధాన ప్రవాహంలోకి వచ్చానని తెలిపారు. విద్య ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా పనిచేశానని, అనంతరం ప్రజల సేవ కోసం ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తన జీవిత ప్రయాణాన్ని 'బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు' అని పేర్కొంటూ, ప్రజాస్వామ్యం ద్వారా సాధించే మార్పు శాశ్వతమని మంత్రి సీతక్క అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, తర్వాత అదే కోర్టులో న్యాయవాదిగా నిలిచిన సందర్భం తన జీవితాన్నిమలుపు తిప్పిందన్నారు. మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు.. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ద్వారా రాష్ట్రంలో 46 లక్షలకుపైగా మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి సామాజిక-ఆర్థిక మార్పుకు దోహదపడుతున్నారని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, చిన్న మధ్యతరహా వ్యాపారాలకు రుణాలు, మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి విధానం ద్వారా మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. స్వయం సహాయక సంఘాలు బస్సులు నిర్వహించడం, కమ్యూనిటీ క్యాంటీన్లు నడపడం, వరి కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం, పాఠశాల యూనిఫార్మ్‌లు తయారు చేయడం వంటి అనేక రంగాల్లో ముందంజలో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'ఇందిరా మహిళా శక్తి బజార్'ద్వారా గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను నగర మార్కెట్‌కు నేరుగా విక్రయించే అవకాశాన్ని కల్పించామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బలపడతాయని, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క అన్నారు. దేశ అభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకత్వం వహించే స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ... గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల నుంచి వచ్చే మహిళలకు అవకాశాలు కల్పించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఒక చిన్న గ్రామం నుంచి వచ్చిన ఆదివాసీ అమ్మాయి మంత్రి కాగలిగిందని... సంకల్పం, విద్య, ప్రజాస్వామ్యం ఏ జీవితాన్నైనా మార్చగలదని పేర్కొన్నారు. కార్యక్రమం నిర్వహించిన YourStory సంస్థ స్థాపకురాలు శ్రద్ధా శర్మ, నిర్వాహకులను మంత్రి సీతక్క అభినందించారు. మహిళలు అభివృద్ధిలో భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకులుగా నిలిచే భవిష్యత్తును కలిసి నిర్మిద్దామని ఆమె పిలుపునిచ్చారు.

# బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి




రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 811 ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.3 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉండగా, అందులో 11 లక్షలు ఉజ్వల పథకం, 28 లక్షలు దీపం పథకం కింద ఉన్నాయని వెల్లడించారు. అదనంగా 7.5 లక్షల కమర్షియల్ కనెక్షన్లు కూడా ఉన్నాయని వెల్లడించారు. ప్రతి నెల రాష్ట్రంలో 58 లక్షల నుంచి 60 లక్షల వరకు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని మంత్రి వివరించారు. ఇటీవల కొన్ని రోజులుగా ప్రజల్లో ఆందోళన కారణంగా బుకింగ్స్ రెట్టింపు అవుతున్నాయని తెలిపారు. అయినప్పటికీ గృహ వినియోగ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ సుమారు 2.5 లక్షల గ్యాస్ సిలిండర్లు సరఫరా జరుగుతున్నాయని తెలిపారు. గత రెండు రోజులుగా కూడా ఎక్కువగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసినట్లు మంత్రి చెప్పారు. అయితే కమర్షియల్ సిలిండర్ల విషయంలో కొంత కొరత ఉన్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో రోజుకు సుమారు 23 వేల కమర్షియల్ సిలిండర్లు అవసరం ఉండగా ప్రస్తుతం 6,200 మాత్రమే సరఫరా చేయగలుగుతున్నామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కమర్షియల్ సిలిండర్ల సరఫరా 20 శాతం పరిమితిలోనే జరుగుతోందని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సివిల్ సప్లయ్ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్యాస్ సరఫరా సంబంధిత ఫిర్యాదుల కోసం 180042500333 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా సమస్యను త్వరగా పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే లేఖ రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.

## ఏపీలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి

తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్‌లో మహిళలపై జరుగుతున్న దారుణాలపై వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి మండిపడ్డారు. తాడేపల్లిలో లక్ష్మీపార్వతి మీడియా సమావేశంలో మాట్లాడారు. కూటమి అధికారంలోకి వచ్చాక మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయని చెప్పారు. హహిళలపై ఎమ్మెల్యేలే అత్యాచారాలు చేస్తున్నారని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎలాంటి వ్యక్తిని టీటీడీ ఛైర్మన్‌గా నియమించారో అందరికీ తెలుసని లక్ష్మీపార్వతి విమర్శించారు. వైఎస్సార్‌సీపీ హయాంలోనే మహిళలకు న్యాయం జరిగిందని ఆమె అన్నారు. చంద్రబాబు నాయుడు సిగ్గుమాలిన నాయకుడని ఆమె మండిపడ్డారు. 'రాష్ట్రం అత్యాచారాల ఆంధ్రప్రదేశ్ గా మారిపోయింది. కొందరు ఎమ్మెల్యేలు కూడా మహిళలపై దారుణాలకు పాల్పడటం సిగ్గుచేటు. పాపాలను పంచుకోవటంలో జనసేన కూడా భాగం పంచుకుంటోంది. పోలీసులను పనికిమాలిన వారిగా మార్చేశారు. కిరణ్ రాయల్, అరవ శ్రీధర్, కోనేటి ఆదిమూలం, నసీర్ అహ్మద్, కూన రవికుమార్.. ఇలా చెప్పుకుంటే ఎంతోమంది మహిళలను వేధించారు. దేవుడే లేడన్న చంద్రబాబు సీఎం అయ్యారు. పూజ దీపం దగ్గర సిగరెట్ ముట్టిస్తాడంటూ తన తండ్రి గురించి చెప్పిన పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారు. ఇలాంటి వారి చేతిలో రాష్ట్రం అధోగతి పాలవుతోంది. మహిళలకు అన్యాయం చేసిన వారు ఏమయ్యారో చరిత్ర చూస్తే తెలుస్తుంది. చంద్రబాబు మహిళలను అడ్డం పెట్టుకుని నీచ రాజకీయాలు చేస్తున్నారు. ఇప్పుడు మేకతోలు కప్పుకుని స్తోత్రాలు మాట్లాడవద్దు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడి వీడియోలు బయటకు వస్తే ఏం చర్యలు తీసుకున్నారు? ఒక మహిళ స్వయంగా లేఖ రాసినా చంద్రబాబు ఎందుకు పట్టించుకోలేదు? దేవునితో కూడా ఆటలు ఆడుకోవటం సరికాదు. జగన్ హయాంలో దిశ యాప్, దిశా పీఎస్ లు ఏర్పాటు చేసి మహిళలకు రక్షణ కల్పించారు. ఇలాంటి మేలు చేయటం చంద్రబాబు చరిత్రలో లేదు. ప్రజలు ఎంత అసహ్యించుకుంటున్నారో బయటకు వస్తే తెలుస్తుంది. ఆడపిల్లలను స్కూల్‌కి పంపాలన్నా కూడా ఇప్పుడు పేరెంట్స్ భయపడుతున్నారు.

## మాట ఇచ్చాం.. పనులు చేస్తాం..

# గిరిజనులకు పవన్ కల్యాణ్ భరోసా!




మొదటి పేజీ తరువాయి

నాయకులకు ఈ ప్రాంతాలకు రావాలంటేనే భయం, కానీ నేను ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని కాబట్టి ఎవరికీ భయపడను. మీ సమస్యలు తెలుసుకోవడానికి ముందుకు వచ్చానని' ఆయన అన్నారు. నందిగరువు గ్రామస్తుల విన్నపం మేరకు కొత్త పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, 1.6 కిలోమీటర్ల మేర నూతన రోడ్డు నిర్మాణంతో పాటు గ్రామంలో మ్యాజిక్ డ్రైన్లు మంజూరు చేశారు. అలాగే, సుమారు 3 వేల గ్రామాలకు తాగు నీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధికి కీలకమైన జీవో నెంబర్ 3 పునరుద్ధరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# అప్పర్ కృష్ణా ప్రాజెక్టు ఏపీపై పోరుకు కర్ణాటక వ్యూహం



ఢిల్లీ: అప్పర్ కృష్ణా జలాల ప్రాజెక్టు (యూకేపీ) మూడో దశ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేవనెత్తుతున్న అభ్యంతరాలను బలంగా ఎదుర్కొనేందుకు కర్ణాటక సిద్ధమైంది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా, మార్చి 17న ఢిల్లీలో రాష్ట్ర ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, జలవనరుల శాఖ మంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు. శనివారం బాగల్‌కోట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అప్పర్ కృష్ణా ప్రాజెక్టు, దానికి సంబంధించిన భూసేకరణను వ్యతిరేకిస్తూ ఏపీ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. దీనిపై కేంద్రం తమ నుంచి వివరణ కోరిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో, ఏపీ వైఖరికి వ్యతిరేకంగా తమ వాదనను ఢిల్లీలో బలంగా వినిపిస్తామని శివకుమార్ స్పష్టం చేశారు. "ట్రైబ్యునల్ ఆదేశాల మేరకే మాకు కేటాయించిన నీటి వాటాను వినియోగించుకోవడానికి ప్రాజెక్టు పనులు చేస్తున్నాం. ఇప్పటికే సుమారు రూ. 26,000 కోట్ల విలువైన పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతానికి ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచే ఆలోచన లేదు. కేవలం మా వాటా నీటిని వాడుకోవడానికే ప్రయత్నిస్తుంటే, దానికి కూడా ఏపీ అభ్యంతరం చెప్పడం సరికాదు'' అని ఆయన అన్నారు. ఇదే సమయంలో, తుంగభద్ర డ్యాం నుంచి కర్ణాటకకు చెందిన సుమారు 30 టీఎంసీల నీరు వృథాగా పోతోందని, ఈ వృథాను అరికట్టేందుకు ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించేందుకు ఏపీ ప్రభుత్వం సహకరించడం లేదని శివకుమార్ ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారంపై చర్చించి, కేంద్రంపై ఒత్తిడి పెంచే వ్యూహాన్ని ఖరారు చేసేందుకు తాను, మంత్రులు హెచ్.కే. పాటిల్, ఎం.బి. పాటిల్, బోసరాజులతో కలిసి మంగళవారం ఢిల్లీకి వెళ్లనున్నట్లు ఆయన వివరించారు. ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో ఎంపీలతో ఈ సమావేశం జరగనుంది.

## అమరావతి గ్రామాల్లో సౌకర్యాలపై

# మంత్రి నారాయణ కీలక ప్రకటన

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా రాజధాని గ్రామాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ ప్రకటించారు. అమరావతి పరిధిలోని అనంతవరం, నెక్కల్లు గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్, సీఆర్డీఏ అధికారులతో కలిసి నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి, మౌలిక సదుపాయాల కల్పనపై స్పష్టమైన హామీ ఇచ్చారు. రాజధాని మాస్టర్ ప్లాన్‌లో భాగంగా గ్రామ కంఠాల బయట ఏ తరహా అత్యాధునిక సౌకర్యాలు ఉంటాయో, గ్రామాల్లో కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేస్తామని మంత్రి వివరించారు. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్టార్మ్ వాటర్ వ్యవస్థ, ఎల్ఈడీ వీధి దీపాలు, నాణ్యమైన సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపడతామని... పనులు ప్రారంభించిన ఆరు నెలల్లోనే పూర్తి చేస్తామని వెల్లడించారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో సుమారు 30,000 మంది కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాజధాని నిర్మాణ గడువులపై కూడా నారాయణ కీలక వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది జూన్ నాటికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారుల నివాస భవనాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే, 2027 జూన్ నాటికి 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లు, 1,500 కిలోమీటర్ల లేఅవుట్ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇక అమరావతికి తలమానికంగా నిలిచే ఐకానిక్ భవనాలు 2028 డిసెంబర్ నాటికి పూర్తవుతాయని వివరించారు. నిన్ననే ఉండవల్లి వద్ద స్టీల్ బ్రిడ్జ్ పనులను పరిశీలించిన మంత్రి, నేడు నేరుగా గ్రామాల్లో పర్యటించి ప్రజలకు భరోసా కల్పించడం విశేషం.

## బండి సంజయ్ పాదయాత్రలో... డ్రోన్ తగిలి తేనెటీగల దాడి

హైదరాబాద్: కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పాదయాత్ర సందర్భంగా తేనెటీగలు దాడి చేశాయి. 'అంజన్న ఆశీర్వాద యాత్ర' పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు చేపట్టిన పాదయాత్రలో బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రామడుగు మండలం కోన్‌రావుపేట సమీపంలో పాదయాత్ర దృశ్యాలను చిత్రీకరించేందుకు పలువురు అభిమానులు డ్రోన్ ఎగురవేశారు. అది పక్కనే ఉన్న చెట్టుకు ఉన్న తేనెతుట్టెకు తగిలింది. దీంతో తేనెటీగలు లేచి, పలువురు కార్యకర్తలపై దాడి చేశాయి. తేనెటీగల దాడితో కార్యకర్తలు భయాందోళనకు గురయ్యారు. తేనెటీగలు నలుగురు కార్యకర్తలపై దాడి చేశాయి. అప్రమత్తమైన బండి సంజయ్, ఆయన సిబ్బంది వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో పాదయాత్రకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. అనంతరం వైద్యులు బండి సంజయ్‌కి రొటీన్ వైద్య పరీక్షలు చేశారు. ఆ తర్వాత పాదయాత్ర తిరిగి ప్రారంభమైంది. ఈ అంజన్న ఆశీర్వాద యాత్ర కరీంనగర్ నుంచి కొండగట్టు వరకు 40 కిలోమీటర్లు కొనసాగుతుంది. ఉదయం ప్రారంభమైన ఈ యాత్ర సాయంత్రానికి చేరుకుంటుంది.

## కీలక రంగాల్లో భాగస్వామిగా తెలంగాణ..

# టాంజానియా బృందంతో మంత్రి

హైదరాబాద్: డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, మహిళా సాధికారత, ఎమర్జింగ్ టెక్నాలజీస్, డిజిటల్ గవర్నెన్స్, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, స్టార్టప్, ఇన్నోవేషన్ ఎకో సిస్టం, కెపాసిటీ బిల్డింగ్, స్కిల్ డెవలెప్మెంట్ తదితర కీలక రంగాల్లో టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్ సిద్ధం చేస్తామన్నారు. శనివారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో టాంజానియా మినిస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్, ఐటీ, ఇన్నోవేషన్ ముద్రిక్ రమదాని సోరాగా నేతృత్వంలోని అత్యున్నత స్థాయి బృందం మంత్రి శ్రీధర్ బాబుతో ప్రత్యేకంగా సమావేశమయ్యింది. 'తెలంగాణ – టాంజానియా' మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సామాజిక, ఆర్థిక సమ్మిళిత వృద్ధికి బలమైన పునాదిగా మారిందన్నారు. ఆ దిశగా తెలంగాణ వేసిన అడుగులు ప్రపంచ పటంలో మన రాష్ట్రానికి ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్‌ను క్రియేట్ చేశాయన్నారు. ఇదే స్ఫూర్తితో డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా మారేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారం, మెంటార్ షిప్, నైపుణ్య మార్పిడి అందిస్తామన్నారు. అక్కడ ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ను ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అందుకు గల సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేసి తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు.

# క్రెచ్ వర్కర్ల వేతనాలను పెంచండి

శిశు సంరక్షణ కేంద్రాలలో పనిచేస్తున్న వర్కర్లు, హెల్పర్ల వేతనాలను పెంచాలని కేంద్ర మహిళ, శిశు సంక్షేమ మంత్రి అన్నపూర్ణదేవికి రాష్ట్ర మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. శనివారం, కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవితో ఆమె నివాసంలో మంత్రి సీతక్క భేటీ అయ్యారు. ప్రస్తుతం క్రెచ్‌వర్కర్లకు ఒక్కొకరికి నెలకు రూ.5,500, హెల్పర్లకు రూ.3 వేలుగౌరవ వేతనంగా ఇస్తున్నారని.. ఇది వారు చేసే పనికి, బాధ్యతలకు ఏమాత్రం సరిపోదని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కాగా, నిర్భయ నిధి కింద కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఇన్‌క్లూజివ్ సిటీస్ ఫర్ విమెన్ అండ్ గర్ల్స్' కార్యక్రమం కింద తెలంగాణ నుంచి ములుగు జిల్లాను ఎంపిక చేయడం పట్ల కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ములుగులో ఈ ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేసేందుకు అవసరమైన డీపీఆర్ రూపకల్పనలో.. జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారాన్ని అందిస్తుందని తెలిపారు.

# రాజేంద్రపాలెంలో ఉచిత మెగా వైద్య శిబిరం వంద మందికి పరీక్షలు.

నేను సైతం ట్రస్ట్ శారద హాస్పటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం.









**కొయ్యూరు, అల్లూరి జిల్లా మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం రాజేంద్రపాలెంలో నేను సైతం ట్రస్ట్ మరియు శారద హాస్పటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించి వంద మందికి పైగా ఉచిత వైద్యం అందించారు.ఈ మేరకు నేను సైతం చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కుసిరెడ్డి శివప్రసాద్ నర్సీపట్నం శారద హాస్పటల్ వైద్యనిపుణులు అజేయ్ శ్రవంత్ చే ఆదివారం ఇక్కడ ఉద్యోగ భవన్ వద్ద ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విశాఖకు చెందిన సియాన్ కేన్సర్ క్లినిక్ వారి ఆధ్వర్యంలో 46 మందికి రొమ్ము, నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ అజయ్ స్రవంత్ మాట్లాడుతూ వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు వైద్యం అందించాలన్న ఉద్దేశ్యంతో ఈ వైద్య శిబిరం నివహించినట్టు తెలిపారు. ఏజెన్సీ లో వైద్యం పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేను సైతం ట్రస్ట్ ఫౌండేషన్ ఛైర్మెన్ శివప్రసాద్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే వందల సంఖ్యలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. ఇప్పుడు శారద హాస్పటల్ చే తొలిసారిగా ఈ వైద్య శభిరం నివహించి దాదాపు వంద మందికి పైగా ఉచిత వైద్యం అందించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, సీపీఎం నాయకులు, ఎస్ మీసూరిబాబు, బీజేపీ నాయకులు రిముల చంద్రరావు, అరిమెల రాజు ఫౌండేషన్ ప్రతినిధులు శారద హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

ఎం ఈ ఓ సింహాచలం





**కొయ్యూరు, అల్లూరి జిల్లా మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని పదో తరగతి పరీక్షలకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్టు మండల విద్యాశాఖ అధికారి సింహాచలం తెలిపారు.ఈ మేరకు ఆదివారం కొయ్యూరు మండల పరిధిలో పది పరీక్షలు నిర్వహించే సి హెచ్ స్కూల్ బాయ్స్ ఒన్ కేంద్రాన్ని సందర్శించి ఇక్కడ జరిపే పది కేంద్రాలను పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 10 గదులలో 152 మంది, ఏపిఆర్ గురుకుల పాఠశాలలో పది గదులలో 210 మంది, సి హెచ్ స్కూల్ లో ఏర్పాటు చేసిన 7 గదులలో 203 మంది విధ్యార్థులు పరీక్షలు వేస్తున్నట్టు ఎం ఈ ఓ సింహాచలం తెలిపారు. మూడు పరీక్షా కేంద్రాలలో 30 మంది ఇన్విజిలేటర్స్, ముగ్గురు చీప్ లు, ముగ్గురు డిపార్ట్మెంట్ అధికార్లు ను నియమించినట్టు తెలిపారు. పరీక్షలు వ్రాసే విధ్యార్థులు విద్యా శాఖ నిబంధనల ప్రకారం ఉదయం 8.30 గంటలకు చేరుకోవాలని అన్నారు. 8.45 గంటల నుంచి కేంద్రంలో అనుమతిస్తారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద విధిగా 144 సెక్షన్ అమలు లో ఉంటుందని అన్నారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు విధ్యార్థులు ,తల్లిదండ్రులుసహకరించాలని ఎం ఈ ఓ సింహాచలం విజ్ఞప్తి చేశారు.

# నాణ్యమైన విత్తనం...రైతు విజయానికి మొదటి అడుగు..!! గుజ్జుల.గౌరీశ్వర నాయుడు



**నందికొట్కూరు మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా గడివేముల పట్టణంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు అందించేందుకు"శ్రీ విశ్వంభర అగ్రో ఏజెన్సీస్"అనే క్రొత్త సీడ్ షాప్ ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్స్ అసోసియేషన్ నంద్యాల జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల.గౌరీశ్వర నాయుడు ముఖ్య అతిథిగా హాజరై షాప్ ప్రారంభోత్సవలో పాల్గొన్నారు.ప్రారంభోత్సవానికి ముందు సంప్రదాయబద్ధంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి,దేవుని ఆశీస్సులతో వ్యాపారాన్ని ప్రారంభించారు.అనంతరం షాప్ యజమాని మద్దుల.రమణారెడ్డిని గౌరవిస్తూ పూల గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గుజ్జుల.గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ రైతులు అభివృద్ధి చెందాలంటే రైతులకు నాణ్యమైన విత్తనాలు,సరైన సాంకేతికత మరియు విశ్వసనీయ వ్యవసాయ సేవలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని తెలిపారు.ప్రోగ్రెసివ్ సీడ్ కంపెనీల నుంచి ఉత్తమమైన విత్తనాలను రైతులకు అందిస్తూ శ్రీ విశ్వంభర అగ్రో ఏజెన్సీస్ మంచి సేవలు అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ వ్యాపారం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండి,రైతులకు మంచి దిగుబడులు -- యజమానికి మంచి వ్యాపార వృద్ధి కలగాలని ఆకాంక్షించారు.అనంతరం షాప్ యజమాని మద్దుల.రమణారెడ్డి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు,పురుగుమందులు అందిస్తూ విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు.రైతుల అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక రైతులు,వ్యవసాయ వ్యాపారులు,స్నేహితులు,శుభాకాంక్షకులు భారీ సంఖ్యలో పాల్గొని యజమానికి శుభాకాంక్షలు తెలిపారు.

# అల్లూరి జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడిగా మురుకుర్తి అప్పలరాజు

రాష్ట్ర అధ్యక్షుడు చింకా నారాయణ ఆధ్వర్యంలో ఎంపిక






**కొయ్యూరు అల్లూరి జిల్లా మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడిగా మురికి అప్పలరాజును నియమస్తూ రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు చింకా నారాయణ ఉత్తర్వులు విడుదల చేశారు. ఆదివారం విజయవాడలో జరిగిన రాష్ట్ర యాదవ సంఘం ఆధ్వర్యంలో మండలంలో బాలరారం గ్రామానికి చెందిన మురుకుర్తి అప్పలరాజును నిర్మించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న యాదవుల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వం నుంచి రావలసిన రాయితీలను వచ్చే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా నియమించడం పట్ల యాదవుల అందరి తరపున రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జగ్గంపేటలో ఆయిల్ పామ్ గెలల నాణ్యత ప్రమాణాలు పై అవగాహనా సదస్సు



**కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం, జగ్గంపేట గ్రామంలో గల వెంకటా ప్రగడ శ్రీరామ్ మూర్తి పామాయిల్ తోటలో, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్, పెద్దాపురం వారి ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ గెలల కోత, నాణ్యత ప్రమాణాలు పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా పతంజలి ఫుడ్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (డి. జి. మ్ ) ఎ.యస్ ప్రకాష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటల్లో గెలలను కోసేటప్పుడు నాణ్యత ప్రమాణాలను దృష్టిలో పెట్టుకుని పక్వానికి వచ్చిన గెలలను మాత్రమే కోయాలని, దానివల్ల గెలల బరువు, అధిక ఆదాయాన్ని రైతులు పొందుతారని,అలాగే దీనికి గెలలు కోసేవారు మరియు రైతులు సహకరించాలని, గెలలు కోసేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, హార్వెరస్టర్స్ చిన్నపాటి సమస్యలను తెలుస్కుని కంపెనీ దృష్టికి తీసుకువెళ్తామని చెప్పడం జరిగింది.అదేవిధంగా నాణ్యతమైన పక్వానికి వచ్చిన గెలలను ఎలా కోయాలో అందరి సమక్షంలో అవగాహనా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో గెలలు కోసేవారు (హార్వెరస్టర్స్ ) కంపెనీ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొనడం జరిగింది.

# ఉగాది బ్రహ్మోత్సవాలకు బందోబస్తు నిమిత్తం వచ్చిన అధికారులకు మరియు సిబ్బందికి మార్గనిర్దేశం చేసిన నంద్యాల జిల్లా ఎస్పీ...!!

గుడి లోపలికి ప్రవేశించే ప్రతి మార్గంలో డీ.ఎఫ్.ఎం.డి లను ఏర్పాటు చేయాలి..!!

ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి లోపలికి అనుమతించండి..!!

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్..ఐ.పీ.ఎస్

**నందికొట్కూరు మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం నందు ఉగాది బ్రహ్మోత్సవాలు జరగనున్న సందర్భంగా బందోబస్తు నిమిత్తం వివిధ జిల్లాల సుమారు 300 మంది సాయుధ బలగాలను అనగా ఏపీఎస్పీ,ఎఆర్,స్పెషల్ పార్టీ లను శ్రీశైలం పోలీస్ స్టేషన్ నందు సమావేశ పరిచి బందోబస్తులో నిర్వహించవలసిన విధుల గురించి నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్,ఐ.పీ.ఎస్ దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ ముందుగా సిబ్బందితో మాట్లాడుతూ మీకు ఏర్పాట్లు చేసిన వసతిలో గాని భోజన సదుపాయాలలో కానీ మరే ఇతర కారణాలలోనైన అసౌకర్యం కలిగిన వాట్సాప్ గ్రూప్ లో నేరుగా తెలియజేయవచ్చు అన్నారు.బందోబస్తుకు వచ్చిన సిబ్బంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విధులు నిర్వహించాలి అన్నారు.గుడి లోపలికి ప్రవేశించు మార్గాలలో తప్పనిసరిగా డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ (డి.ఎఫ్.ఎం.డి)ను ఉపయోగించాలి అన్నారు.సాధారణ భక్తులనుండి ఉన్నత స్థాయి అధికారుల వరకు ప్రతి ఒక్కరిని తనిఖీ (ఫ్రీస్కింగ్) చేసి లోపలికి అనుమతించాలి అన్నారు.శ్రీశైలం పరిసర ప్రాంతాలలో రోడ్డు ఓపెనింగ్ పార్టీ (ఆర్.ఓ.ఆర్) లు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలి అన్నారు.స్పెషల్ పార్టీ బృందాలు శ్రీశైలం పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలి అన్నారు.మీకు రిలీవ్ వచ్చేవరకు అప్పగించిన డ్యూటీ ప్రదేశాన్ని వదిలి వెళ్లరాదు అన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలి అన్నారు.ఏదైనా సమస్య ఉంటే ఉన్నతాధికారులకు తెలియజేయాలని నంద్యాల జిల్లా ఎస్పీ మార్గనిర్దేశం చేయడం జరిగింది.




# నంద్యాల జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు...!!

జిల్లా వ్యాప్తంగా 130 పరీక్షా కేంద్రాల ఏర్పాటు..!!

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది...!!

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు...!!

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్.ఐపీస్



**నందికొట్కూరు మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా వ్యాప్తంగా 130 పరీక్ష కేంద్రాలలో సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం12.45 గంటల వరకు నిర్వహించనున్న సందర్భంగా పరీక్షలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీస్ ఆదివారం ప్రకటనలో తెలిపారు.పరీక్షల సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ తరుపున అన్ని పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు.పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పోలీ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగింది.పరీక్ష పేపర్లు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు,సమాధాన పత్రాలు తీసుకెళ్లేటప్పుడు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నామని,పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తున్నామని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న 130 పరీక్ష కేంద్రాలలో సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో అవసరమైన వరకు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.ఎలాంటి అవకతవకలు,మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని పోలీస్ అధికారులకు ఎస్పీఆదేశించారు.ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు.పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులతో పాటు పరీక్ష విధులు నిర్వహించే అన్ని శాఖల సిబ్బంది నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు,పరీక్షలకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది లేదా వ్యక్తులు గానీ ఉండరాదని తెలిపారు.మాస్ కాపీయింగ్,మాల్ ప్రాక్టీస్‌కు విద్యార్థులు ఎవరైనా పాల్పడినా,లేదా వారికి ఎవరైనా సహకరించినా,వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని నంద్యాల జిల్లా ఎస్పీ తెలిపారు.

# విజయీభవ 10.వ తరగతి విద్యార్థిలుకు.అల్ ది బెస్ట్ చేపిన. పూర్వక విద్యార్థ. నేనావత్ అశోక్ నాయక్



**యర్రగొండపాలెం మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండ పాలెం పట్టణంలోని ఏపీ టీ డబ్ల్యూ ఆర్ ఎస్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాయలని ఈ పాఠశాల పూర్వ విద్యార్థి అడ్వకేట్ నేనావత్ అశోక్ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి పాఠశాలకి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు. పదో తరగతి పరీక్షలు పదో తరగతి పరీక్షలు రాయబోతున్న ప్రతి విద్యార్థికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ...!!



**నందికొట్కూరు మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి (సి.ఎం.ఆర్.ఎఫ్) ద్వారా నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండలం వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారుల వివరాలు..!!

1.నాగంపల్లి గ్రామంకు చెందిన బడికల.చిన్న మస్తాన్ కి 52,641/-రూపాయలకు సంబంధించిన చెక్కును

2.ఎర్రమఠం గ్రామంకు చెందిన బద్దుల.మహేశ్వరయ్యకి 48,162/- రూపాయలకు సంబందించిన చెక్కును

3.నందికుంట గ్రామంకు చెందిన కె దీపికకి 41,600/- రూపాయలకు సంబందించిన చెక్కును నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య వారి ఇంటికి వెళ్లి మండల నాయకులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ నారపు రెడ్డి,రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్,కన్వీనర్ పలుచాని.మహేశ్వర్ రెడ్డి,యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్,హరికృష్ణ రెడ్డి,సత్యాల్ రెడ్డి, చంద్రారెడ్డి,రామిరెడ్డి జహురుల్లా,షఫీవుళ్ళ,మహేష్,వెంకటేష్,పరశురాం,కృష్ణ,షఫీ,తదితరులు పాల్గొన్నారు.

# చొప్పెల్ల గ్రామంలో ఘనంగా జరిగిన అన్న సంతర్పణ.





**ఆలమూరు,మార్చి 15(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండల పరిధిలోని చొప్పెల్ల గ్రామంలోని మెయిన్ రోడ్ లో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయం 13వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి కళ్యాణ మహటరీత్సవం అనంతరం ఆలయ కమిటీ వారిచే నిన్న ఆదివారం భారీ అన్న సంతర్పణ జరిగినది.సుమారు 8 వేల మంది భక్తులు,ప్రజలు తరలివచ్చి స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించినారని ఆలయ కమిటీ వారు తెలియజేసారు.అన్న సంతర్పణ నిమిత్తం విరాళాలు ఇచ్చిన దాతలకు ఆలయ కమిటీ వారు ధన్యవాదములు తెలియజేసారు.

# బకులూరులో మూడు ఎకరాల జీడి తోట అగ్నికి ఆహుతి

రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, సర్పంచ్ పొట్టిక శ్రీను



**కొయ్యూరు అల్లూరు జిల్లా మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** మండలంలో బకులూరు గ్రామానికి చెందిన పేల కాసుబాబు అనే గిరిజన రైతుకు చెందిన మూడు ఎకరాల జీడి తోట అగ్నికి ఆహుతి అయింది. ఆదివారం మధ్యాహ్న సమయంలో ఆకస్మికంగా మంటలు వ్యాపించడంతో ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదని రైతు వెయ్యల కాసుబాబు తెలిపారు. తమ కుటుంబం అంతా ఈ జీడి తోట పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నామని ఇప్పటికే అప్పులు తీసుకొచ్చి జీడి తోటకు అనేక పెట్టుబడులు పెట్టమని ఇలా కాలిపోవడంతో అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదని రైతు వాపోయారు.

**గిరిజన రైతుకు ప్రభుత్వ నష్ట పరిహారం చెల్లించాలి.**

అగ్నికి ఆహుతి అయిన గిరిజన రైతు వెయ్యల కాసుబాబు కు ప్రభుత్వము నష్టపరిహారం చెల్లించి పూర్తిస్థాయిలో ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, సర్పంచ్ పొట్టిక శ్రీను ప్రభుత్వాన్ని కోరారు. మండలంలో వేలాది మంది రైతులు జీడి తోటలపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. అయితే ఎండాకాలంలో ఏ రూపంలో అగ్నికీలలో వ్యాపించి జీడి తోటలో అనేకచోట్ల దగ్ధమవుతున్నాయని దీంతో రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు ఇలాంటి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వము అన్ని చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు

# మోత్కూర్ లో ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక





**మోత్కూర్ మార్చి 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు పరిధిలోని కొండాపురం లో నిర్వహించిన ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న సోమ నరసయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, మున్సిపల్ కౌన్సిలర్లు హాజరై మాట్లాడుతూ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కౌన్సిలర్ శ్రీకాంత్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రోడ్లు, విద్యుత్ విద్యుపాల సంవత్సరం పరిష్కరించి, అభివృద్ధి అందగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ తోఫా అందించిన సర్పంచ్



**ఆలేరు మార్చి 15. (అఖండభూమి న్యూస్):** రంజాన్ మాసం సందర్భంగా ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో గ్రామ సర్పంచ్ గ్యార కవిత సంపత్, ఉప సర్పంచ్ భయ్యా జ్ఞానేందర్, వార్డు సభ్యులతో కలిసి ముస్లింలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్ తో కలిసి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు రోజా (ఒక్కపొద్దులు) నియమా నిబంధనలతో పాటించి నెలవంక కనిపించడంతో ముగింపు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొడ్డు మల్లేష్, గజ్జల శేఖర్, ఊదరి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దేపాక ఎల్లయ్య, గంగాదారి సత్తయ్య, బొడ్డు సత్తయ్య, చింతకాయల ఆంజనేయులు, నల్లమాస కృష్ణ, బీమగాని ప్రభు, గంగాధరి ఉపేందర్, గడిపే యాదగిరి, గంగాధరి రమేష్, భీమగాని సాయిరాం, ముద్దెపాక వరప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లింలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఫోటో నిజం చెబుతుంది..





**కన్నీళ్లతో కన్న బిడ్డ అప్పగింత**

**- తల్లిదండ్రుల హృదయంలో అనంత బాధ**

(అబ్రబోయిన శ్రీనివాస్ ఎమ్మెస్ డబ్ల్యూ ; సీనియర్ జర్నలిస్ట్ కామారెడ్డి జిల్లా); మన తెలుగు ఇళ్లలో పెళ్లి అంటే సంతోషం, సందడి, మంగళ గీతాలు, కొత్త బంధాలు... కానీ చివరి క్షణంలో వచ్చేది ఆ "వీడ్కోలు" ఆ విదాయ్. అది సంతోషంలో కలిసిన బాధ, ప్రేమలో కలిసిన వేదన. ఈ ఫోటోను చూడండి... ఆ అమ్మాయి చేతుల్లో మెహందీ, చీరలో బంగారు ఆభరణాలు, ముఖంలో కొత్త జీవిత ఆశలు... కానీ ఆ చేతులు ఇప్పుడు తల్లి చేతుల్లో ఉన్నాయి. తల్లి కళ్లలో నీళ్లు తిరుగుతున్నాయి, నాన్న ముఖం వంగి ఉంది, భావోద్వేగాలు అణచుకుంటున్నాడు. చుట్టూ బంధువులు, సోదరులు, అక్కలు అందరి ముఖాల్లో ఒకే భావన: "మా బిడ్డ అత్తింటి వారింటికి వెళ్తోంది... ఇక ఇంట్లో ఆమె నవ్వు లేకుండా ఎలా ఉంటుంది?"

**ఆ అమ్మాయి చిన్నప్పుడు...**

- అమ్మ ఒడిలో పడుకుని ఏడ్చినప్పుడు తల్లి ఎంత గట్టిగా కౌగిలించుకుందో?
- నాన్న భుజంపై ఎక్కి ఆటలాడినప్పుడు ఆనందంతో ఎగిరినప్పుడు ఎంత సంతోషపడ్డాడో?
- తోబుట్టువులతో గొడవలు, సరదాలు, రాత్రంతా కథలు చెప్పిన రోజులు...

అన్నీ ఒక్కసారిగా గుర్తొచ్చి, ఆ క్షణంలో హృదయం బరువెక్కుతుంది. "ఇక ఆమె మా ఇంట్లో ఉండదు... ఇంకొకరి ఇంట్లో సంసారం చేస్తుంది" అనే ఆలోచనే బాధను పెంచేస్తుంది. తల్లి ఆ చేతులు పట్టుకుని... "అమ్మ... సంతోషంగా ఉండు, ఏమీ బాధపడకు, అమ్మ ఎప్పుడూ నీతోనే ఉంటుంది" అంటుంది. కానీ ఆ మాటలు గొంతులో ఇరుక్కుపోతాయి. నాన్న గట్టిగా పట్టుకుని, "నీకు ఏమైనా బాధగా ఉంటే ఫోన్ చెయ్... అర్ధరాత్రి అయినా నేను నీ ముందు ఉంటాను" అంటాడు. కానీ ఆ మాటల వెనుక ఆయన కళ్లలోని నీళ్లు చెబుతున్నాయి. "నా చిన్ని బిడ్డ ఇక దూరమవుతోంది."

**ఆ వీడ్కోలు క్షణంలో...**

- అమ్మాయి తల్లిదండ్రుల పాదాలకు నమస్కరిస్తుంది.
- అక్షతాలు వెనక్కి విసురుతుంది. "నేను అత్తింటిలో ఉంటాను" అనే సంప్రదాయ సంకేతం.
- కానీ ఆ అక్షతాలు విసిరినా... ఆమె హృదయం ఆ ఇంటికే తిరిగి వస్తుంది. ఆ జ్ఞాపకాలు, ఆ ప్రేమ, ఆ బాధలు ఎప్పటికీ మరచిపోలేవు.

ఇలాంటి ఫోటోలు చూస్తే బండరాయి లాంటి హృదయం కూడా కరిగిపోతుంది. ఎందుకంటే ఇది కేవలం ఒక పెళ్లి కాదు... ఇది ప్రేమతో పెంచిన బిడ్డను ఆశీర్వదిస్తూ, బాధతో వదిలేసే క్షణం. బాధ ఉంది... కానీ ఆ బాధలోనే అపారమైన ప్రేమ ఉంది. ఆ కన్నీళ్లలోనే ఆశీర్వాదాలు ఉన్నాయి. ఆ వీడ్కోలులోనే కొత్త జీవితం మొదలవుతుంది.

# ఒకరిపై ఒకరు కర్రలతో దాడులు చేసుకున్న మహిళలు

**పోలీసులకు ఫిర్యాదు....**



**హైదరాబాద్ మార్చి 15. (అఖండభూమి న్యూస్):** డ్వాక్రా గ్రూప్ మహిళలు ఒక్కరిపై ఒకరు కర్రలతో దాడులు చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటన సంగారెడ్డి జిల్లా జోగిపేట మున్సిపల్ పట్టణంలోని శనివారం మధ్యాహ్నం జరిగింది. జోగిపేట పట్టణంలోని బుడగజంగాల కాలనీ చెందిన డ్వాక్రా సంఘం మహిళల సభ్యులు మార్కెట్ కమిటీ ఆవరణలో ఉన్న పంచముఖ ఆలయం సమీపం వద్ద 10 మంది డ్వాక్రా సభ్యులు తీసుకున్న రుణం డబ్బులు చెల్లింపులో సమావేశం ఏర్పాటు చేసుకోగా, జమ డబ్బులు 20 వేల మల్ల రూపాయలను అప్పుగా తీసుకొని చెల్లింపు విషయంలో గ్రూపులోని ఇరు వర్గాల మధ్య మాట మాట పెరిగి దాడికి పాల్పడ్డారు. గత కొన్ని నెలలుగా డ్వాక్రా గ్రూప్ కు చెందిన డబ్బులను కొంత మంది సభ్యులు కట్టడంలేదని ప్రశ్నించగా, తాము 20 వేల రూపాయలను పూర్తిగా చెల్లించామని చెప్పడంతో ఘర్షణకు దారి తీసింది. డ్వాక్రా గ్రూప్ లీడర్ల మధ్య వాగ్వాదం పెరిగి దాడులు చేసుకునే స్థాయికి పెరిగింది. ఒక వర్గంపై మరో వర్గం మహిళలు కర్రలతో దాడికి దిగారు. దీంతో ఇరు వర్గాల వారు ఒకరినొకరు దాడులు చేసుకోగా ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కొందరు మహిళలు 100 నెంబర్ కు ఫోన్ చేయగా సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని, ఇరు వర్గాలను చెదరగొట్టి, ఘర్షణలో గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో సాయమ్మ, అనిత, మల్లేశ్వరి వెంకటమ్మ, సంతోష, పూజ, దుర్గమ్మలకు ఘర్షణలో గాయాలు కాగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇందులో సాయమ్మకు తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. మంజుల, లక్ష్మి, అనిత, దాడి చేశారని గాయపడిన మహిళలు ఆరోపించారు. ఇదిలా ఉండగా జోగిపేట పోలీస్ స్టేషన్ లో టేకు అనిత, లక్ష్మి, సాయమ్మ, వెంకటమ్మ సంతోష, లక్ష్మిలు ఒక్కరిపై ఒక్కరు పరస్పరంగా ఫిర్యాదు చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.....

# గ్రామాలకే న్యాయ సేవలు.. మొబైల్ లోక్ అదాలత్ వాన్లు ప్రారంభం

**తెలంగాణలో న్యాయ సేవల విస్తరణకు కీలక అడుగు**

**ప్రతి నెల రొటేషన్‌లో జిల్లాలకు సేవలు..**

**మహబూబ్‌నగర్‌కు కూడా అవకాశం**





**మహబూబ్ నగర్. మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ ప్రాంత ప్రజలకు న్యాయ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రెండు మొబైల్ లోక్ అదాలత్ వాన్లు కొనుగోలు చేశారు. ఈ వాహనాల ద్వారా గ్రామాలకే వెళ్లి ప్రజలకు ఉచిత న్యాయ సలహాలు అందించడం, న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, వివాదాలను త్వరగా పరిష్కరించడం వంటి సేవలు అందించనున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని 34 జిల్లా న్యాయ సేవాధికార సంస్థలకు కేవలం నాలుగు మొబైల్ వాన్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ వాన్లను ప్రతి నెల రొటేషన్ పద్ధతిలో జిల్లాలకు పంపిస్తూ న్యాయ అవగాహన శిబిరాలు, న్యాయ సేవల ప్రచార కార్యక్రమాలు, జైలు సందర్శనలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తాజాగా మరో రెండు వాహనాలు అందుబాటులోకి రావడంతో గ్రామీణ ప్రాంతాల్లో న్యాయ సేవల విస్తరణకు మరింత బలం చేకూరనుంది. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మార్గదర్శకాల మేరకు ఈ వాహనాలను ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడం, బాధితులకు న్యాయ సలహాలు అందించడం, న్యాయ సేవలను ప్రజలకు దగ్గర చేయడం ప్రధాన లక్ష్యంగా ఈ మొబైల్ యూనిట్లు పనిచేయనున్నాయి. ఈ రెండు మల్టీ యుటిలిటీ వాహనాలు ఫోర్స్ ట్రావెలర్ మోడల్‌కు చెందినవిగా కొనుగోలు చేశారు. ఆధునిక సౌకర్యాలతో మొబైల్ న్యాయ కేంద్రం మొబైల్ లోక్ అదాలత్ వాన్‌లో లోక్ అదాలత్ నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఇందులో కంప్యూటర్, ఎల్ఈడీ టీవీ, వెబ్ కెమెరా, హైస్పీడ్ ఇంటర్నెట్ సదుపాయం, స్ప్లిట్ ఏసీ, మైక్ వ్యవస్థ, సీసీ కెమెరాలు, యూపీఎస్, జనరేటర్ వంటి ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేశారు. మరో ప్రత్యేక కేబిన్‌లో న్యాయమూర్తులు, ప్యానెల్ న్యాయవాదులు, పరా లీగల్ వాలంటీర్లు మరియు సిబ్బంది గ్రామాలకు వెళ్లి న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా సదుపాయాలు కల్పించారు. ప్రజలకు అందనున్న ముఖ్య సేవలు మొబైల్ లోక్ అదాలత్ వాహనాల ద్వారా గ్రామీణ ప్రజలకు పలు సేవలు అందించనున్నారు. ఉచిత న్యాయ సలహాలు, న్యాయ సహాయం గ్రామాల్లో న్యాయ అవగాహన శిబిరాలు బాధితులకు వారి హక్కులపై మార్గదర్శకాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన న్యాయ అంశాలపై చిన్న చిత్రాల ప్రదర్శన మొబైల్ లోక్ అదాలత్ ద్వారా వివాదాల పరిష్కారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయ సలహాలు దూర ప్రాంత ప్రజలకు న్యాయవాదులతో సంప్రదింపులు ఈ వాహనాలు మొబైల్ న్యాయ సేవా కేంద్రాలుగా పనిచేస్తూ గ్రామీణ ప్రాంత ప్రజలకు న్యాయ సేవలను మరింత చేరువ చేయనున్నాయి. న్యాయమూర్తుల చేతుల మీదుగా ప్రారంభం ఈ మొబైల్ లోక్ అదాలత్ వాహనాలను మార్చి 14న హైదరాబాద్‌లోని హైటెక్స్ సమీపంలోని నోవోటెల్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి మరియు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడు న్యాయమూర్తి విక్రమ్ నాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి న్యాయమూర్తి అపరేశ్ కుమార్ సింగ్, న్యాయమూర్తులు పి. సామ్ కోషి, కె. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి పంచాక్షరి మరియు ఇతర అధికారులు కూడా హాజరయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లాకు కూడా సేవలు ఈ మొబైల్ లోక్ అదాలత్ వాహనాలు ప్రతి నెల రొటేషన్ పద్ధతిలో మహబూబ్‌నగర్ జిల్లాకు కూడా వచ్చే అవకాశం ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ ప్రేమలత తెలిపారు. ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని ఆమె సూచించారు. అవసరమైన న్యాయ సలహాలు టోల్ ఫ్రీ నెంబర్ 15100 ద్వారా కూడా పొందవచ్చని తెలిపారు.

# హబీబ్‌నగర్‌లో వృద్ధుడిపై దాడి కలకలం

**ఇంటి వద్దకే చేరి కేసు నమోదు చేసిన వన్‌టౌన్ పోలీసులు**

**నిందితులపై చట్టపరమైన చర్యలకు దర్యాప్తు ప్రారంభం**





**మహబూబ్‌నగర్, మార్చి 15. అఖండ భూమి న్యూస్ :** మహబూబ్‌నగర్ పట్టణంలోని హబీబ్‌నగర్ ప్రాంతంలో వృద్ధుడిపై జరిగిన దాడి ఘటన కలకలం రేపింది. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే వన్‌టౌన్ పోలీసులు స్పందించి బాధితుడి ఇంటి వద్దకే వెళ్లి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హబీబ్‌నగర్ ప్రాంతానికి చెందిన మొహమ్మద్ అబ్దుల్ వహీద్ (72) అనే రిటైర్డ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొంతమంది వ్యక్తులు ముందుగా ప్రణాళిక ప్రకారం అతని ఇంటి వద్దకు చేరుకుని అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి దాడి చేసినట్లు పేర్కొన్నారు. పాత వివాదాలను మనసులో పెట్టుకుని బాధితుడిని దూషిస్తూ బెదిరింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో తెలిపారు. ఈ ఘటనలో యూసుఫ్, షంషుద్దీన్, ఆసిఫ్ (యూసుఫ్ సోదరుడు), షాద్‌జిల్, షేక్ ఉమర్, అలాగే యూసుఫ్ భార్య, ఆసిఫ్ భార్య, యూసుఫ్ సోదరి, యూసుఫ్ మామగారు మొయినుద్దీన్ కలిసి బాధితుడి ఇంటి వద్దకు చేరుకుని బెదిరింపు పరిస్థితిని సృష్టించినట్లు పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు చేతుల్లో కర్రలు మరియు ఇతర పరికరాలు పట్టుకుని ఉండగా, వారు బాధితుడి ప్రాణం, ఆస్తికి భయం కలిగించే విధంగా ప్రవర్తించినట్లు ఫిర్యాదులో వెల్లడించారు. అంతేకాకుండా కొందరు వ్యక్తులు సీసీటీవీ కెమెరాల్లో కనిపించకుండా కొంత దూరంలో నిలబడి ఉన్నప్పటికీ మొత్తం ఘటనలో వారు కూడా భాగస్వాములుగా ఉన్నట్లు బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం బాధితుడి ఫిర్యాదు ఆధారంగా క్రైమ్ నంబర్ 66/2026గా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనకు సంబంధించిన నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులకు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ముస్లిం సంక్షేమానికి ?5,000 కోట్లు కేటాయించాలి : చండూరులో 'పోస్ట్ కార్డు' ఉద్యమం...!



**చండూరు మండలం మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మున్సిపాలిటీ ముస్లిం ప్రజలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర వార్షిక బడ్జెట్ లో ముస్లింల సంక్షేమానికి ఐదు వేల కోట్లు కేటాయించాలని కోరారు,ముస్లిం విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలని, యువతకు సాంకేతిక నైపుణ్యాలను కల్పించి ఉపాధి అవకాశాలు సృష్టించాలని కోరారు..అలాగే ముస్లిం మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందించి గార్మెంట్ యూనిట్ల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పించాలని, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే యువతకు మైనారిటీ కార్పొరేషన్ ద్వారా ఐదు లక్షల వరకు సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలని కోరుతూ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టారు..ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి యండి.రఫీ,ప్రజలను చైతన్యపరుస్తూ సంతకాలు సేకరించారు..రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని సంఘం చేపట్టిందని,లక్షలాది ఉత్తరాల ద్వారా ప్రజల ఆకాంక్షలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు,ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన : తాజా మాజీ కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్...!







**చండూరు మండలం మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం పరిధిలోని చండూరు వి.జి.ఎల్ కాన్వెన్షన్ హాల్లో జరిగిన చండూరు మున్సిపాలిటీకి చెందిన మీల్స్ రామలింగం గౌడ్ కుమార్తె ప్రత్యూష,స్వామి గౌడ్ ల వివాహ మహోత్సవానికి హాజరై,నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ తాజా మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్.. ఈ కార్యక్రమంలో వారితోపాటు పలు నాయకులు,3వ వార్డు కౌన్సిలర్ సామ సుజాత-యాదవ రెడ్డి,4వ వార్డు కౌన్సిలర్ జెల్ల ధనమ్మ-శ్రీనివాసులు,5వ వార్డు కౌన్సిలర్ కోన్ రెడ్డి మధు, వార్డు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## ఒక్కరోజులోనే 1.34లక్షలకు పైగా ఇండక్షన్ స్టవ్స్ కొనుగోలు.. గ్యాస్ కొరత మహిమ..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** గ్యాస్ సిలిండర్ల కొరతతో భారీగా ఇండక్షన్ స్టవ్ ల కొనుగోలు దీంతో ఇండక్షన్ స్టవ్ ల కొనుగోలు భారీగా పెరిగినట్లు ఈ-కామర్స్ సంస్థలు వెల్లడించాయి. సాధారణంగా నెలకు సుమారు 1.80 లక్షల ఇండక్షన్ స్టవ్స్ మాత్రమే అమ్ముడవుతుండగా, తాజాగా ఒకే రోజు 1.34 లక్షలకు పైగా ఇండక్షన్ స్టవ్స్ విక్రయమయ్యాయి. ఈ అనూహ్య డిమాండ్ మార్కెట్‌ను ఆశ్చర్యానికి గురి చేసింది. ఇది పెరుగుతున్న గ్యాస్ కొరత తీవ్రతను స్పష్టం చేస్తుంది. ఫలితంగా కొంతమంది వ్యాపారులు ఇండక్షన్ స్టవ్స్ అవుట్ ఆఫ్ స్టాక్ "బోర్డులు పెడుతున్నారు. మార్కెట్ నిపుణుల ప్రకారం గ్యాస్ సరఫరా సమస్యలు కొనసాగితే ఇండక్షన్ స్టవ్స్ అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇండక్షన్ స్టవ్స్ వినియోగం వల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. తక్కువ సమయంలో వంట పూర్తవడం, వంట చేసే సమయంలో భద్రత వంటి అనేక సౌలభ్యాలు ఇండక్షన్ స్టవ్స్ తో దొరుకుతాయి.

## చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సహకరించాలి

**మాజీ మంత్రి హరీష్ రావును కోరిన చేనేత కార్మిక సంఘం నాయకులు....**



**హైదరాబాద్ మార్చి 15. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 23 నుండి 25 వరకు హైదరాబాదులోని ఇందిరా పార్కులో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతు ప్రకటించాలని కోరుతూ ఆదివారం నాడు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్, కార్యదర్శి ముషం నరహరిలు మర్యాదపూర్వకంగా కలిసి, ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులకు చేనేత భరోసా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని అన్నారు. త్రిఫ్ట్ పథకంలో చేనేత కార్మికులు తమ ఖాతాలలో జమ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నెలలు డిపాజిట్ చేసి, 9నెలల నుండి జమ చేయలేదని ఆరోపించారు. సమస్యను సాదరంగా విన్న ఆయన సంగారెడ్డి ఎమ్మెల్యే తో కలిసి, హాజరవుతారని హామీ ఇచ్చారు.....

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఐలయ్య....**





**తుర్కపల్లి మార్చి 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రుద్ర హాస్పిటల్‌ను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని ప్రారంభించి, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలు, సదుపాయాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఎంతో అవసరమని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు చిన్న, చిన్న వ్యాధులకే దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని చెప్పారు, ప్రస్తుతం తుర్కపల్లి పట్టణంలోనే ఆధునిక వైద్య సదుపాయాలతో హాస్పిటల్ ఏర్పాటు కావడం ఆనందదాయకమని అన్నారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతగా ఉందని తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేయడానికి పలు చర్యలు చేపడుతోందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు చాడా భాస్కర్ రెడ్డి, ఎరుకల కుమారస్వామి గౌడ్, కానుకంటి శ్రీశైలం యాదవ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండలో దోమల భయం..!





**ప్రధాన డ్రైనేజీల్లో పిచ్చి మొక్కలు, చెట్లు..**

**బురదతో పేరుకుపోయిన ప్రధాన డ్రైనేజీ లు..**

**ప్రధాన డ్రైనేజ్ దుర్వాసన...**

**డ్రైనేజీల్లో పేరుకుపోయిన దుర్గంధం..**

**ప్రధాన డ్రైనేజీల్లో దోమలు వృద్ధి ..**


**దోమకొండలో పెరుగుతున్న డెంగ్యూ, మలేరియా కేసులు.**

**పట్టించుకోని ప్రజా ప్రతినిధులు..**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ప్రధాన డ్రైనేజీలు మురికి పేరుకుపోయి దుర్వాసన అటుగా వెళ్లిన ప్రజలకు, కాలనీవాసులకు ఇబ్బందులకు గురవుతున్నారు. దోమకొండ శివరాం మందిర్ సమీపంలోని ప్రధాన మురికి కాలువ గ్రామ చివరి వరకు ఉన్న ప్రధాన మురికి కాలువ డ్రైనేజీలో మురికి పేరుకుపోయి అటుగా వెళుతున్న వారితో పాటు పరిసర ప్రాంతాల నివాస గృహ వాసులకు మురికి కంపు వెదజల్లడంతో అల్లాడుతున్నారు. ఇటీవల దోమకొండ మండల కేంద్రంలో అత్యధికంగా దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా, ఇతర వ్యాధుల బారిన ప్రజలు పడి అల్లాడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు బారులు తీరుతున్నారు. కొందరు జ్వరంతో ఆసుపత్రులకు రావడంతో సరైన చికిత్సలు అందకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి అప్పుల పాలు అవుతున్నారు. ఇకనైనా గ్రామపంచాయతీ, పాలకవర్గం చర్యలు చేపట్టి ప్రధాన డ్రైనేజ్ పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ సభకు ముందు కేవలం ప్రధాన డ్రైనేజీలో కొంత మేరకు మాత్రమే వీక్లీ మార్కెట్ పరిసరాల డ్రైనేజీలో ప్లాస్టిక్ కవర్లు మాత్రమే తొలగించారని పూర్తిస్థాయిలో పేరుకుపోయిన దుర్గంధం, బురదను బయటకు తీయడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ప్రధాన కాలువల పరిశుభ్రం చేయడంలో నిర్లక్ష్యంపై చర్చించుకుంటున్నారు. పచ్చదనం, పరిశుభ్రతతో పాటు త్రాగునీరు, వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు అందించాలని కోరుతున్నారు.

## మతసామరస్యాలకు ప్రతీకగా రంజాన్...

**రంజాన్ తోఫా పంపిణీలో బీర్ల వెల్లడి....**




**తుర్కపల్లి మార్చి 14.(అఖండభూమి న్యూస్):** మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ నిలుస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఉత్కపల్లి మండల కేంద్రంలో ఆయన పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లింలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి, సామ్రాతృత్వం, సేవా భావానికి ప్రతీక అని చెప్పారు. నిరుపేద కుటుంబాలకు ఉపవాస రోజులలో ఉపయోగపడే విధంగా ప్రభుత్వం, నాయకులు ఇలాంటి సహాయ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ప్రతి వర్గం ప్రజలు సంతోషంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం చేపడుతుందని చెప్పారు. ముస్లిం సోదరులు ఉపవాసాలు విజయవంతంగా పూర్తి చేసుకుని, అల్లా కృపతో ఆరోగ్యంగా ఉండాలని ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనవత్ శంకర్ నాయక్, కార్యనిర్వాహక అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి, ఎరుకల కుమారస్వామి గౌడు, కానుగంటి శ్రీనివాస్ యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లింలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచినీటి కష్టాలు....




**ఆలేరు మార్చి 15.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో గల మార్కండేయ కాలనీలో గత నాలుగు రోజులుగా నేటి సరఫరా జరగక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు తెలిపారు. మిషన్ భగీరథ పైప్లైన్ గుత్తేదారులు పైప్ లైన్ పనులను పునరుద్ధరించకపోవడంతో మునిసిపల్ కమిషనర్, చైర్మన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా ఇంటింటికి నీటి సరఫరా చేసే పరిస్థితి ఏర్పడింది. పైప్లైన్ పనులను పునరుద్ధరించకపోవడంతో ఎనిమిది గ్రామాలకు మంచినీటి సరఫరా ఆగిపోయింది. వెంటనే మున్సిపల్ పాలకవర్గం, అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా అఖండ భూమి న్యూస్ ప్రతినిధి మున్సిపల్ చైర్మన్ ను చరవాణిలో సంప్రదించగా పైప్ లైన్ మరమత్తు పనులను త్వరలోనే చేపట్టి, సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని గుర్తు చేశారు. త్వరలోనే సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు....

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**ఆలేరు మార్చి 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన బొట్ల యాకూబ్ ఇటీవల జరిగిన ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య పూర్తితో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జాలపు సురేందర్ రెడ్డి ఆదివారం నాడు పార్టీ నాయకులతో కలిసి, యాకూబ్ నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దూసరి రాఘవేంద్ర, గ్రామ శాఖ అధ్యక్షులు బండి శ్రీనివాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# పేదింటి పెళ్లికూతురికి పుస్తె మట్టల అందజేత

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 15 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని చిన్న మల్లారెడ్డి గ్రామానికి రావణబోయిన మమత కూతురి మాధవి( దీప్తి) కి పెళ్లికూతురి తల్లి ,కుటుంబ సభ్యులు టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని కోరగా వెంటనే స్పందించి పెళ్లికి సంబంధించిన పుస్తె మట్టలు స్వయంగా పెళ్లి కార్యక్రమంలో వచ్చి లింగంపేట్ మండల కేంద్రంలోని డీపీల్ గార్డెన్ లో పెళ్లి కార్యక్రమంలో ఆదివారం అందించారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ సర్పంచ్ కౌడా రవి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,జూలూరి సుధాకర్,పిడుగు సాయి బాబా,బండారి శ్రీకాంత్, నర్సల్లా మహేష్,రాశేఖర్, సునీల్, నిరంజన్,పండు శ్రీకాంత్,ఉన్నారు.

# గొలుగొండ మండలంలో అక్షరాంధ్ర పరీక్షలు విజయవంతం

-87 కేంద్రాల్లో 3,512 మంది అభ్యాసకులు హాజరు

- కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏపీవో కరుణానిధి



**గొలుగొండ మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అక్షరాంధ్ర' కార్యక్రమం ఆదివారం విజయవంతంగా నిర్వహించబడింది. మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 87 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 3,512 మంది అభ్యాసకులు ఉత్సాహంగా పాల్గొని పరీక్షలు రాశారు. ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏపీవో కరుణానిధి పరీక్షా నిర్వహణను స్వయంగా పర్యవేక్షించారు. ఇందులో భాగంగా ఏఎల్‌పురం, చోద్యం, లింగంపేట మరియు గొలుగొండ గ్రామ పంచాయతీల్లోని పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. అభ్యాసకులు పరీక్ష రాస్తున్న తీరును పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. నిరక్షరాస్యత నిర్మూలనే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఏపీఎం కరుణానిధి, ఎంసీఓ మాధవ్‌తో పాటు విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు. మండలాన్ని అక్షరాస్యతలో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తున్న వాలంటీర్లు, గ్రామ పెద్దలను అధికారులు అభినందించారు.

# పుల్యాల.నాగిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం..!!

నందికొట్కూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త.డాక్టర్.దార.సుధీర్...!!



**నందికొట్కూరు మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పుల్యాల.నాగిరెడ్డి గత కొద్ది రోజుల క్రిందట అరెస్ట్ అయిన విషయం తెలిసినదే.అరెస్ట్ అయినా విషయం తెలుసుకున్న నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్,ధారా.సుధీర్ ఆదివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పగిడ్యాల మండల అధ్యక్షుడు పుల్యాల.నాగిరెడ్డి కుటుంబ సభ్యులు మరియు పగిడ్యాల జెడ్పీటీసీ సభ్యులు పుల్యాల.దివ్యని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని ధైర్యం చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పుల్యాల.నాగిరెడ్డి కుటుంబానికి పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.అంతేకాకుండా అక్రమ అరెస్ట్ లకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు భయపడొద్దని అయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జూపాడుబంగ్లా జెడ్పిటీసీ సభ్యులు పోచా.జగదీశ్వర రెడ్డి,తువ్వా చిన్న మల్లరెడ్డి,కృష్ణ రెడ్డి,రమణ రెడ్డి,ఓంకార్ రెడ్డి,మండ్లెం.రమణ,పగిడ్యాల సర్పంచ్ భాస్కర్,నాగసేనరెడ్డి,సురేష్ యాదవ్,బంగారం,మౌలాలి,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలతో పేద, మధ్యతరగతి ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు : ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి

ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు ప్రత్తిపాటి శరత్ బాబుకు ప్రత్యేక అభినందనలు తెలిపి, ప్రశంసాపత్రం, జ్ఞాపికతో సన్మానించిన నారా భువనేశ్వరి

ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ 29వ వార్షికోత్సవ వేడుకల్లో ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవలకు ప్రత్యేక గుర్తింపు.



**చిలకలూరిపేట మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** పేద, మధ్యతరగతి ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడంలో, వారి ఆరోగ్య రక్షణ, వారి పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు, సాంస్కృతిక పరిరక్షణ, సమాజాభివృద్ధికి పాటుపడుతున్న ప్రత్తిపాటి ఫౌండేషన్ సంస్థ సేవలు వెలకట్టలేనివని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి కొనియాడారు.శనివారం రాత్రి హైదరాబాద్ లోని ఎన్టీఆర్ భవన్లో జరిగిన ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ 29వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా తెలుగురాష్ట్రాల్లోని పలు సేవా సంస్థలకు ప్రత్యేక పురస్కారాలు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ నుంచి ఎంపికైన అతికొద్ది సేవాసంస్థల్లో ఒకటైన ప్రత్తిపాటి ఫౌండేషన్ కార్యకలాపాలు, సామాజిక సేవపై నారా భువనేశ్వరి సంతోషంతో కూడిన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు ప్రత్తిపాటి శరత్ బాబును ప్రత్యేకంగా అభినందించిన భువనేశ్వరి, ప్రశంసాపత్రం, జ్ఞాపికతో సత్కరించారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవలు మరింత విస్తృతం కావాలని, విద్య, వైద్య, సామాజిక అంశాల్లో ఉత్తమ సేవలతో తెలుగు ప్రజల మనసుల్లో శాశ్వతంగా నిలిచిపోవాలని భువనేశ్వరి ఆకాంక్షించారు. పురస్కారం అందచేసిన నారా భువనేశ్వరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన ప్రత్తిపాటి శరత్ బాబు.. ఎన్టీఆర్ ట్రస్ట్ స్ఫూర్తితోనే ప్రత్తిపాటి ఫౌండేషన్ ను స్థాపించినట్టు చెప్పారు. భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రత్తిపాటి ఫౌండేషన్ ప్రజలకు మరింత చేరువయ్యేలా చూస్తామని శరత్, నారా భువనేశ్వరికి తెలియచేశారు.

# బోయిన్‌పల్లిలో రూ.3.05 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

మిడ్జిల్ మండలానికి విద్యుత్ సరఫరా బలోపేతం

మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా ప్రారంభం

రెండేళ్లలోనే జడ్చర్లకు 22 సబ్‌స్టేషన్లు -- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

పెద్దోడు తినేది పేదోడు తినాలి... సన్నబియ్యం పథకం సీఎం సంకల్పం







**మిడ్జిల్, మార్చి 15 (అఖండ భూమి న్యూస్ ):** మిడ్జిల్ మండలంలోని బోయిన్‌పల్లి గ్రామంలో రూ.3.05 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను రాష్ట్ర క్రీడలు, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సబ్‌స్టేషన్ ప్రారంభంతో మిడ్జిల్ మండలంలోని పలు గ్రామాలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుంది. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని తెలిపారు. కొత్తగా ఏర్పాటైన ఈ సబ్‌స్టేషన్ ద్వారా విద్యుత్ లోడ్ తగ్గి, విద్యుత్ అంతరాయాలు తగ్గి రైతులు, గృహ వినియోగదారులు, చిన్న పరిశ్రమలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. "పెద్దోడు తినేది పేదోడు తినాలి" అన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం పథకాన్ని అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ మిడ్జిల్ మండల ప్రజల దీర్ఘకాలిక అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా విద్యుత్ లోడ్ తగ్గి తరచూ ఎదురయ్యే అంతరాయాలు తగ్గి ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యే వరకు జడ్చర్ల నియోజకవర్గంలో మొత్తం 31 సబ్‌స్టేషన్లు మాత్రమే ఉండగా, గత రెండు సంవత్సరాల్లోనే 22 (33/11 కేవీ) సబ్‌స్టేషన్లు, నవాబ్‌పేట్‌లో 133/11 కేవీ సబ్‌స్టేషన్ మంజూరు చేయించామని తెలిపారు. వాటిలో భాగంగా బోయిన్‌పల్లిలో మొదటి సబ్‌స్టేషన్‌ను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. గత రెండు సంవత్సరాల్లో జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.213 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వంలో కొబ్బరికాయలు కొట్టినా పనులు పూర్తి కాలేదని విమర్శించారు. తాను కొబ్బరికాయ కొడితే పని పూర్తయ్యే వరకు నిద్రపోనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరంలో మిని మొబైల్ హాస్పిటల్ వినియోగం...!

వచ్చిన పెషేంట్లకు కంటి పరీక్షలతో పాటు సిబిపి, ఈసిజి, డిజిటల్ ఎక్స్ రే పరీక్షలు

మునుగోడు నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తెలంగాణలోనే మొట్టమొదటి సాంకేతికత కలిగిన మినీ మొబైల్ హాస్పటల్ వినియోగం

13 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంతో పాటూ మినీ మొబైల్ ఆసుపత్రి ని ప్రారంభించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి







**మునుగోడు మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు నియోజకవర్గంలో నివసించే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మరో అడుగు ముందుకేసి తన ప్రాంత ప్రజల ఆరోగ్యాలు బాగుండాలని దేశంలోనే మొట్టమొదటి అత్యాధునిక సాంకేతికత కలిగిన మినీ మొబైల్ ఆసుపత్రి ని వినియోగిస్తున్నారు... ఈ అత్యాధునిక సాంకేతికత కలిగిన మినీ మొబైల్ ఆసుపత్రిలో అప్పటికప్పుడు వివిధ రకాల వ్యాధి నిర్ధారక పరీక్షలు నిర్వహిస్తారు...కంటి పరీక్షలు చేయించుకోవడానికి వస్తున్న చాలా ఎక్కువ మందిలో వివిధ రకాల రుగ్మతలు ఉండడం వల్ల ఆపరేషన్లకు ఎంపిక కాకుండా వెనుతిరిగి వెళ్తున్న పరిస్థితిని గమనించిన గౌరవ ఎమ్మెల్యే ఏ ఒక్కరూ ఏ చిన్న రుగ్మతతో వెను దిరిగిపోవద్దనే సంకల్పంతో వివిధ రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి వాటి రిజల్ట్ ను వెంటనే ఇచ్చే విధంగా ఈ మినీ మొబైల్ ఆస్పత్రిని నియోజకవర్గ ప్రజల కోసం అందుబాటులోకి తీసుకొచ్చారు...ఈ మినీ మొబైల్ ఆస్పత్రిలో సి బి పి, ఈసీజీ, డిజిటల్ ఎక్స్ రే లాంటి సౌకర్యాలు ఉన్నాయి...ఇప్పటివరకు 12 ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 9034 మందికి కంటి పరీక్షలు జరిపి 1970 మందికి సక్సెస్ ఫుల్ గా కంటి పరీక్షలు చేయించారు.. 13వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో మినీ మొబైల్ ఆసుపత్రి ని ఉపయోగించి ప్రజలకు అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయిస్తున్నారు..కడుపున పుట్టిన వాళ్లే పట్టించుకోని ఈ రోజుల్లో ప్రతి కుటుంబానికి పెద్దకొడుకులా మారి తన సొంత ఖర్చుతో ఉచిత కంటి ఆపరేషన్లు చేయిస్తూ ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు కూడా జరిపిస్తున్నారు..వచ్చిన ప్రతి ఒక్క పేషంట్ కి కడుపునిండా భోజనం తినిపించి మరి తమ ఇంటి వరకు దిగబెడుతుండడంతో ప్రతి ఒక్కరూ రాజగోపాల్ రెడ్డి చేతులెత్తి నమస్కరిస్తున్నారు...

# జనాభా గణనను సమర్ధవంతంగా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ విక్టర్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 15 (అఖండ భూమి న్యూస్);** 2026 సెన్సస్--2027 కు సంబంధించిన దశ--1 గృహ జాబితా, గృహ గణన (హూూ) కార్యక్రమం నిర్వహణకు సంబంధించి జిల్లా స్థాయి/సబ్ డివిజన్ స్థాయి/ఛార్జ్ స్థాయి అధికారులకు ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్ ఆధ్వర్యం లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా గృహ జాబితా, గృహ గణన కార్యక్రమం 2026 మే 11 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్యూమరేటర్లు , సూపర్‌వైజర్ల కు శిక్షణ సందర్భంగా జిల్లా/ఉపజిల్లా అధికారులు, ఛార్జ్ అధికారులు, ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు , ఫీల్డ్ ట్రైనర్లు వంటి జనాభా గణన 2027 విధులకు కేటాయించిన అధికారులకు ముందస్తుగా శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని జిల్లా , సబ్-డివిజనల్ అధికారులు, ఛార్జ్ అధికారులకు లెవల్--1 శిక్షణా కార్యక్రమం 15.03.2026 నుండి 17.03.2026 వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ శిక్షణ కార్యక్రమం ×ణూజ లోని సమావేశ మందిరంలో 3 రోజులపాటు 15 నుండి 17 వరకు ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అదనపు జిల్లా సెన్సస్ అధికారి, సబ్-డివిజనల్ జిల్లా సెన్సస్ అధికారులు, ఛార్జ్ సెన్సస్ అధికారులు , అదనపు ఛార్జ్ సెన్సస్ అధికారులుగా నియమించబడిన అధికారులు ఈ శిక్షణలో దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని తెలిపారు.

. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనాభా లెక్కల గణన ప్రక్రియ ను సమర్ధవంతంగా నిర్వహించాలని, ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు , మౌలిక వసతుల ప్రణాళికలను ఖచ్చితమైన జనగణన గణాంకాలు పునాదిగా ఉంటాయని తెలిపారు. జనాభా గణన ను సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 33 అంశాలపై సమగ్ర సమాచారం సేకరించబడుతుందనిమొదటి దశలో గృహాలు, భవనాలు, కుటుంబ వివరాలు, రెండో దశలో వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తారని తెలిపారు. అధికారులు, ఎన్యూమరేటర్లు సమన్వయంతో పనిచేసి నిర్ణీత కాలపరిమితి లో జనాభా గణన ను పూర్తి చేయాలని ఆయన సూచించారు. శిక్షణలో అదనపు కలెక్టర్ మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, సీఈఓ చందర్, ఆర్డిఓ వీణ, సిపిఓ రఘునందన్, జిల్లాలోని సంబంధిత అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ఇతర సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన పైపులైన లీకు వల్ల పట్టణ ప్రజలకు నీటి సరఫరాలో అంతరాయం....!

సంజీవ నగర్ వద్ద మరమ్మత్తు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు, డి ఈ అబ్దుల్ రహీంలు..



**చిలకలూరిపేట మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** పట్టణానికి తాగునీటి సరఫరా జరిగే ప్రధాన పైపు లైన్ కు శనివారం సంజీవ నగర్ వద్ద భారీ లీకు ఏర్పడినందున పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరా లో అంతరాయం చోటు చేసుకుందని మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు తెలిపారు,మంచినీటి సరఫరా పునరుద్ధరించేందుకు ఇంజనీరింగ్ అధికారులు యుద్ధ ప్రతిపాదికన చేపట్టిన మరమ్మతు పనులను కమిషనర్ శ్రీహరిబాబు పరిశీలించారు,మరమ్మతు పనులు పూర్తి అయిన వెంటనే యధావిధిగా తాగునీటి సరఫరా చేయడం జరుగుతుందని అప్పటి వరకు పురప్రజలు ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలని మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు, మున్సిపల్ డి.ఈ. అబ్దుల్ రహీం లు సంయుక్తంగా పుర ప్రజలను కోరారు,

**కలుషిత నీరు,,కాచి చల్లార్చిన నీటిని తాగాలి...?**



సంజీవ నగర్ వద్ద ప్రధాన పైప్ లైన్ ఏర్పడిన భారీ లీకు మరమ్మతులు పూర్తి చేసిన అనంతరం నీటి సరఫరా యధావిధిగా కొనసాగించడం జరుగుతుందని అయితే తొలి రెండు రోజులు మరమ్మతుల కారణంగా కలుషిత నీరు కలసి ఉండే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని తాగేందుకు నీటిని కాచి చల్లార్చిన తర్వాతే తాగాలని మిగతా అవసరాలకు యధావిధిగా వాడుకోవచ్చునని పుర ప్రజలు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించాలని మున్సిపల్ కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వాటర్ వర్క్స్ సిబ్బంది తదితరులుఉన్నారు

అఖండ భూమి

సోమవారం 16- 03 - 2026

## అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఆవిష్కరణకు తరలిరండి. సాత్విక్ రామ్




**మాచవరం మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** త్యాగానికి ప్రతీక తెలుగు వారి ఆత్మగౌరవానికి చిహ్నం అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలు మరియు 58 అడుగుల కాంస్య విగ్రహ ఆవిష్కరణకు పల్నాడు జిల్లాలోని కుల మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ హాజరు కావాలని పల్నాడు జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మా శెట్టి సాత్విక్ రామ్ ఆదివారం అన్నారు. సోమవారం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ వారు సహకారంతో ఈ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ఈ విగ్రహ ఆవిష్కరణకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ చేతుల మీదుగా ప్రారంభిస్తారు అన్నారు తుళ్లూరులోని పెద్ద పరిమి రోడ్డు లో కల శాఖమూరి గార్డెన్స్ లో ఈ విగ్రహావిష్కరణ ఉంటుందన్నారు ఉదయం 10 గంటలకల్లా జిల్లాలోని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని సాత్విక్రామ్ సూచించారు. తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలు సైతం అర్పించిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని సాత్విక రామ్ అన్నారు


## కాట్రేనికోన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా పిఎస్ఎన్ నాయుడు




**కాట్రేనికోన మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా పిఎస్ నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కాట్రేనికోనలో ఒక ప్రైవేటు భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రెస్ క్లబ్ కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా జగడం శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా రంబాల శ్రీమహావిష్ణువు, మట్టపర్తి రవీంద్రనాథ్, కోశాధికారిగా గ్రంధి సూర్యనారాయణ గుప్తా ( నానాజీ),ఉపాధ్యక్షులుగా కొంకి రవి,గోనె మడతల బ్రహ్మాజీ, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా మల్లాడి మహావిష్ణువు బైరవ, మట్టపర్తి శ్రీహరి రావు, సహాయక కార్యదర్శిగా అయితా బత్తుల శ్రీనివాసరావు లు ఎన్నికయ్యారు . కాట్రేనికోన మండలంలో మొట్టమొదటిసారిగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ కు సంబంధించి స్థల సేకరణ, భవన నిర్మాణాల కోసం ప్రజా ప్రతినిధులు అధికారులు, సభ్యుల సహకారంతో కృషి చేస్తానని ఈ సందర్భంగా నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాశి చక్రి, బడుగు శ్రీనివాసరావు, కే సురేష్ కుమార్, ఎన్ రాంబాబు,నేలపాటి నాని బాబు,అయితే బత్తుల పండు బాబు,దార్ల రవి,తాడి శ్రీనివాస్, కముజు సుందరయ్య, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆరూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు యువకులు మృతి....!







**వలిగొండ మార్చి 15. ప్రతినిధి కళ్లెం బాలకృష్ణ ( అఖండ భూమి న్యూస్):** యాదాద్రి యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ-తిరుమలగిరి ప్రధాన రహదారిపై ఆరూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తిరుమలగిరి వైపు నుండి వేగంగా వెళ్తున్న ద్విచక్ర వాహనం ఎదురుగా వస్తున్న లారీని బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్యం ఆసుపత్రికి తరలించారు. దర్యాప్తు ప్రారంభించారు....

# మాదిగ హక్కుల దండోరా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాన్షిరామ్ జయంతి వేడుకలు



**బెల్లంపల్లి మార్చి 15(అఖండ భూమి న్యూస్ ):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియాలో మాదిగ హక్కుల దండోరా జిల్లా ప్రధాన కార్యదర్శి అకునూరి రాజ్ కుమార్,జిల్లా అధికార ప్రతినిధి శేఖర్ ల ఆధ్వర్యంలో కాన్షిరామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షుడు దండు సురేందర్ మాదిగ,రాష్ట్ర అధ్యక్షుడు కొంగరి శంకర్ మాదిగ లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాన్షీరామ్ 1934 మార్చి 15న పంజాబ్ లోని రోపార్ జిల్లా కవాస్ పూర్ గ్రామంలో హరిసింగ్-బిషన్ సింగ్ కౌర్ దంపతులకు జన్మించారన్నారు.కాన్షీరామ్ కు ఇద్దరు తమ్ముళ్లు,నలుగురు చెల్లెళు ,.ఈ అసమాన వ్యవస్థ యొక్క బాధితులను ఏకం చేసి,మన దేశంలో అసమానత స్ఫూర్తిని పడగొట్టే వరకు విశ్రమించలేదన్నారు.బహుజనులు పాలకులు కావడం ద్వారా మాత్రమే కుల రహిత సమాజాన్ని సృష్టించగలరు. అదొక్కటే పరిష్కారం అని నమ్మి ఆచరించాడన్నారు.మాన్యవర్ కాన్షిరామ్ అంబేద్కర్ అసలైన వారసుడు అని, అంబేద్కర్ చెప్పినట్లు "పే బ్యాక్ టూ ద సొసైటీ"అంటే మనం ఏ సమాజం నుండి వచ్చామో ఆ సమాజానికి తిరిగి మన ఆదాయంలో కొంత శాతం వెచ్చించి సామాజిక పరివర్తన కోసం కృషి చేయాలని ఆశించారన్నారు.ఆ ఆదేశానుసారం కాన్షీరామ్ ఉద్యోగులతో బామ్సెఫ్ ను ఏర్పాటు చేసి బహుజన రాజ్యాన్ని సాధించారన్నారు.అంబేద్కర్ ను ఆయన ఫిలాసఫీని లోతుగా అధ్యయనం చేశారన్నారు.కాన్షీరామ్ అలాగే మీరు అవసరాల గురించి ఆలోచించేటప్పుడు దయచేసి మీ వ్యవస్థ గురించి కూడా ఆలోచించండి. కనీసం ఇప్పటికైనా మన అవసరాలతో పాటు బాబాసాహెబ్ అంబేద్కర్ స్వప్నాలను సాకారం చేయాల్సిన బాధ్యత మనందరి మీదా ఉందని గుర్తించండి అని అన్నారు. ప్రయాణించడానికి ఒక సైకిల్,దారి ఖర్చుల కోసం చేతిలో ఒక హుండీ,తను ప్రసంగించిన చోట బహుజనులు హుండీలో వేసిన డబ్బుతో ఉత్తర ప్రదేశ్ అంతటా తిరిగి బహుజన రాజ్యం తీసుకొచ్చాడన్నారు.బహుజన మహనీయులందరినీ తనకు మన సమాజానికి ఆదర్శం అని వారిని ఆదర్శంగా తీసుకుని బహుజన రాజ్యాధికారం కోసం తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి మాన్యవర్ కాన్షీరామ్ మని అన్నారు. మాన్య కాన్షీరామ్ పనివిధానంలో కాకుండా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ తర్వాత బహుజనుల కోసం మనువాదులతో పోరాటం సాగించిన గొప్ప యోధుడు మాన్యవర్ కాన్షీరామ్ అని అన్నారు.భారత రాజకీయాలలో బహుజన్ సమాజ్ పార్టీ(బీ ఎస్ పీ) ను నిర్మించి బహుజనులకు ఒక పార్టీ ను అందించిన బహుజనుల ఆశాజ్యోతి మాన్య కాన్షీరామ్ అని అన్నారు. రాజకీయ చతురుడు,రాజనీతి తెలిసిన వారు,బహుజన సిద్ధాంత కర్త.మాన్య కాన్షిరామ్,జత బట్టలతో ,బ్రహ్మచారిగా 45 సంవత్సరాల పాటు దేశమంతటా సైకిల్ పై తిరిగి బహుజనుల పక్షాన నిలబడి,బహుజనుల బాధలను, అవస్థలను తెలుసుకుని,బహుజనులకు ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీను అందించిన పీడితజన నాయకుడు కాన్షిరామ్ అని అన్నారు బ్రాహ్మణ వాదానికి మాత్రమే మేం వ్యతిరేకం-బ్రాహ్మణులకు మేం వ్యతిరేకం కాదని చెప్పిన కాన్షీరామ్ కులరహిత సమాజం కోసం కులాన్ని ఉపయోగించుకుంటానని కూడా చెప్పారు అని అన్నారు అసాధ్యాలను సుసాధ్యం చేయగల సమర్థుడు మాన్య శ్రీ కాన్షిరామ్ గారు అని అన్నారు. ముఖ్యంగా బహుజనులు పాలకులు కావడం ద్వారా మాత్రమే కుల రహిత సమాజాన్ని సృష్టించగలరు. అదొక్కటే పరిష్కారం అన్నారు.ఈ కార్యక్రమంలో చిలుక రాజనర్సు రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మాదిగ హక్కుల దండోరా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తుంగపల్లి గంగాధర్ రాష్ట్ర ప్ర కార్యదర్శి,గంగారపు రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,అరికిల్ల దుర్గయ్య రాష్ట్ర కార్యదర్శి,అకునూరి రాజ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి,గోగర్ల శేఖర్ జిల్లా అధికార ప్రతినిధి,గోగర్ల రమేష్ జిల్లా కార్యదర్శి,ఆరేపల్లి రమేష్ పట్టణ గౌరవ అధ్యక్షుడు,గుడిసెల ఐలక్కమండల అధ్యక్షురాలు,ఇప్ప మల్లీశ్వరి మోతే స్వామి,లీడ్ క్యాప్ రాష్ట్ర అధ్యక్షుడు మరుముల్ల లక్ష్మణ్,కొలుగూరి విజయ్ కుమార్,మందమర్రి పట్టణ ఇన్చార్జి దాసారాపు తిరుపతి పట్టణ సీనియర్ నాయకులు,అంబాల రాజు పట్టణ కోశాధికారి,ఎల్తూరి సురేశ్ పట్టణ సీనియర్ నాయకులు,గద్దల కుమార్ యువ సేన సీనియర్ నాయకులు, కంపల్లి సతీష్ పట్టణ సీనియర్ నాయకులు,ఆరేపల్లి భాణేష్ పట్టణ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఎర్రబెల్లి ప్రమాణ స్వీకారం







**హైదరాబాద్ మార్చి 15. (అఖండభూమి న్యూస్):** రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమితులైన ఎర్రబెల్లి స్వర్ణ ఆదివారం నాడు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు నుండి పదవి బాధ్యతలను స్వీకరించారు. అనంతరం మహిళా కాంగ్రెస్ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షురాలు ఆల్కలాంబ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ అన్ని కమిటీలను యధావిధిగా కొనసాగిస్తామని తెలిపారు. మహిళా కాంగ్రెస్ ఢిల్లీ నుండి వచ్చిన పిలుపును పూజా తప్పకుండా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో మహిళా కాంగ్రెస్ బలోపేతం కోసం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నాయకత్వం సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే రోజులలో మహిళలకు నామినేటెడ్ పదవుల భర్తి, పార్టీ పదవులలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మహిళా కాంగ్రెస్ బలోపేతం కోసం తమ వంతు సహాయ సహకారాలు ఉంటున్నాయని హామీ ఇచ్చారు. అనంతరం నూతన అధ్యక్షురాలు మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళా కాంగ్రెస్ కమిటీలను యధావిధిగా కొనసాగిస్తామని చెప్పారు. మహిళా కాంగ్రెస్ బలోపేతం కోసం మహిళలకు అవకాశాలు ఇవ్వాలని పార్టీ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రభుత్వ ముఖ్య సలహాదారులు ఆర్కాల వేణుగోపాల్, మాజీ మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద, వరంగల్ మాజీ మేయర్ గుండు సుధారాణి, నాయకులు కోట నీలిమా, జంగా రాఘవరెడ్డి, సరిత, తిరుపతయ్య, ఎస్తేర్ రాణి, ఆదిత, స్వప్న, జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, ఆర్ లక్ష్మి, పార్వతమ్మ, సరళ, కవిత, శ్రీ జ్యోతి, అనురాధ, మాధవి, ఉషశ్రీ, సౌజన్య, ప్రసన్న, కాట సుధా, విజయలక్ష్మి, వనిత, ఎం లక్ష్మి, ప్రసన్న రెడ్డి, ఇందిరా, రాధా, శ్రీదేవి, దుర్గా భవాని, జ్ఞానేశ్వరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు....

## ఫామ్ హౌస్ లో భయమేముంది జరిగిన పార్టీపై పోలీసుల దాడి




**హైదరాబాద్ మార్చి 15 (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని మోయినాబాద్‌లోని పైలట్ రోహిత్‌రెడ్డి ఫామ్‌హౌస్ మరోసారి హాట్‌టాపిక్ అయింది. రోహిత్‌రెడ్డి ఫామ్‌హౌస్‌లో జరుగుతున్న డ్రగ్స్ పార్టీని భగ్నం చేసిన ఈగల్ టీమ్. 2 గ్రాముల కొకైన్‌ను పోలీసు బృందం స్వాధీనం చేసుకుంది. డ్రగ్స్ పార్టీలో పైలట్ రోహిత్‌రెడ్డితో పాటు ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ పాల్గొన్నారు. పార్టీలో పాల్గొన్న 9 మంది పురుషులతో పాటు ఓ మహిళను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. వారందరికీ డ్రగ్స్ టెస్ట్‌లు నిర్వహించారు. డ్రగ్స్ టెస్ట్‌లో ఎంపీ పుట్టామహేష్‌యాదవ్‌కు నెగిటివ్ రాగా, పైలట్ రోహిత్‌రెడ్డితో సహ ఐదుగురికి కొకైన్ పాజిటివ్‌గా తేలింది. రోహిత్‌రెడ్డితో పాటు నమిత్ మిశ్రా, రితేష్ రెడ్డి, కౌశిక్ రవి, అర్జున్‌రెడ్డిగా పోలీసులు గుర్తించారు. డ్రగ్స్ పాజిటివ్ వచ్చిన వారిని ఇతర పరీక్షల కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ పార్టీని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డే ఏర్పాటు చేశారని పోలీసులు చెబుతున్నారు. ఫామ్‌హౌస్‌కు వెళ్లిన పోలీసులపై ఢిల్లీకి చెందిన నమిద్ శర్మ అనే వ్యక్తి కాల్పులు జరపడం కలకలం రేపుతోంది. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు అతడిపై ఆర్మ్స్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేశారు. కాల్పులకు ఉపయోగించిన గన్‌తో పాటు బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాల్పులకు ఉపయోగించింది రితీష్‌రెడ్డికి చెందిన లైసెన్స్‌డ్ గన్‌గా పోలీసులు గుర్తించారు. నిందితులను మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఫామ్‌హౌస్ డ్రగ్స్ పార్టీలో దొరికిన వారికి ఎర్రగడ్డ హాస్పిటల్‌లో బ్లడ్ శాంపిల్స్ సేకరణ అనంతరం. తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, నమిత్ మిశ్రా, రితేష్ రెడ్డి, కౌశిక్ రవి, అర్జున్‌రెడ్డిని మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.....

## జీలుగుమిల్లిలో ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన లారీ



**మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం జీలుగు మిల్లి మండలం రమణక్కపేట సమీపంలో తల్లాడ - దేవరపల్లి ప్రధాన జాతీయ రహదారిపై ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. రహదారి పక్కనే ఆగి ఉన్న లారీని వెనుక నుండి వచ్చిన మరో లారీ బలంగా ఢీకొట్టింది.ఈ ఘటనల్లో లారీ డ్రైవర్ సురక్షితంగా బయటపడగా లారీ ముందు భాగం పూర్తిగా దెబ్బతిన్నది. లారీ డ్రైవర్ నిద్ర మత్తు కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది.

## అరణ్యంలో గర్భిణి రోదన... డోలీలో తరలిస్తుండగా ప్రసవం.



**జి.మాడుగుల, మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** దట్టమైన అటవీ ప్రాంతంలో నిండు గర్భిణి ప్రసవించిన ఘటన జి.మాడుగుల మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని వంతలా పంచాయతీ లక్కపాడు గ్రామానికి చెందిన పాంగి వసంతకు శనివారం రాత్రి పురిటి నొప్పులు ప్రారంభమయ్యాయి. గ్రామం దట్టమైన అటవీ ప్రాంతంలో ఉండటంతో రాత్రి వేళ రవాణా సౌకర్యం లేకపోవడంతో కుటుంబ సభ్యులు డోలిని తయారు చేసి ఆమెను తరలించేందుకు ప్రయత్నించారు. టార్చ్‌లు, సెల్‌ఫోన్ వెలుతురులో అటవీ మార్గం గుండా డోలీలో తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే నొప్పులు ఎక్కువై వసంత పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం సుమారు ఐదు కిలోమీటర్ల దూరం డోలీలోనే తీసుకెళ్లి బంగారు మెట్ట రహదారి వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రైవేట్ జీపులో పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం తల్లి, శిశువు ఇద్దరూ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతూ క్షేమంగా ఉన్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

## ముదునూరిని కలిసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తనయుడు

తన సోదరి వివాహానికి రావాలని మనోజ్ రెడ్డి ఆహ్వానం



**ప్రత్తిపాడు, మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** వైసీపీ నరసాపురం పార్లమెంట్ పరిశీలీకులు,ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నాయకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు, ఆయన సతీమణి,మాజీ జడ్పీటీసీ ముదునూరి లోవలక్ష్మిని ధర్మవరంలో ఆయన నివాసంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుమారుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి,వారి సతీమణి సుమేఘ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఏప్రిల్ 2 వ తేదీన హైదరాబాద్ జూబ్లీహిల్స్ జే ఆర్ సి కన్వెన్షన్లో జరగబోయే తన సోదరి "సనాతని" వివాహానికి రావాలని వారు ఆహ్వానించారు.కుటుంబ సభ్యులతో తప్పకుండా వివాహానికి హాజరవ్వాలని ముదునూరి మురళీ కృష్ణంరాజు కుటుంబ సభ్యులకు వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు.

## అక్షర ఆంధ్రలో తల్లులకు అక్షరాస్యత పరీక్ష




**జి.మాడుగుల, మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని కొత్తూరు బాయ్స్--1 పాఠశాలలో అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తల్లులకు అక్షరాస్యత పెంపొందించేందుకు బోధించిన పాటల ఆధారంగా ఫైనల్ పరీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీఎం భద్రరావు హాజరై పరీక్ష నిర్వహణను పరిశీలించారు. తల్లుల్లో అక్షరాస్యత పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. సీసీలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లింగంపేట దుర్గమ్మ ఆలయానికి మైక్ సెట్ విరాళం

-సర్పంచ్ రాజబాబు ఆధ్వర్యంలో రూ.35 వేల విలువైన మైక్ సెట్ అందజేత



**గొలుగొండ మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలోని లింగంపేట గ్రామంలో ఉన్న దుర్గమ్మ ఆలయానికి కొత్త మల్లంపేట సర్పంచ్ పోలిరెడ్డి రాజబాబు రూ.35 వేల విలువైన మైక్ సెట్‌ను ఉచితంగా అందజేశారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మైక్ సెట్‌ను ఆలయ కమిటీకి అందించారు. పూజలు, ఉత్సవాలు మరియు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులకు స్పష్టంగా వినిపించేలా ఈ మైక్ సెట్ ఉపయోగపడుతుందని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల దేవి ప్రసాద్, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాసింబిల్లి మంగరాజు, టీడీపీ మహిళా విభాగ సీనియర్ నాయకురాలు అగ్రహారపు రత్నం లతో పాటు పలువురు గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి ముందుకు వచ్చిన సర్పంచ్ పోలిరెడ్డి రాజబాబును గ్రామస్థులు అభినందించారు. భవిష్యత్తులో కూడా ఆలయానికి అవసరమైన సౌకర్యాల కోసం సహకరిస్తామని ఆయన తెలిపారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు. ఎస్సై పవన్ కుమార్



**మాచవరం మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో ఈనెల 16వ తేదీ సోమవారం నుండి నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాలైన మాచవరం జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు జీకే పబ్లిక్ హై స్కూల్ వద్ద పరీక్షల సందర్భంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్సై పవన్ కుమార్ ఆదివారం అన్నారు. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో ఎవరు ఉండకూడదని నిబంధనలు అతిక్రమిస్తే ఖఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అలాగే పరీక్ష పేపర్లు స్థానిక పోలీస్ స్టేషన్లో భద్రపరిచామన్నారు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో హాజరు కావాలని విద్యార్థులకు ఎస్ఐ ఆల్ ది బెస్ట్ అని చెప్పారు

## వేలంక జగనన్న కాలనీలో ఘనంగా శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ 2వ వార్షికోత్సవ వేడుకలు

వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నాన్ వెజ్ వంటకాలతో మహా అన్నదానం





**కిర్లంపూడి, (అఖండభూమి న్యూస్ మార్చి 15):** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వేలంకలో జగనన్న కాలనీలో వెలసిన గ్రామ దేవత శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ 2వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి మొక్కులు చెల్లించికొని నాన్ వెజ్ వంటకాలతో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దోమాల గంగాధర్,నీలగిరి చిట్టిబాబు,శెట్టి చిన్న సత్తిబాబు మాట్లాడుతూ శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ 2వ అమ్మవారి వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా గ్రామ ప్రజల సహాయ సహకారాలతో మహా అన్నదానం చేయడం జరిగిందన్నారు.శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి చల్లని చూపుతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.అలాగే ఈ మహా అన్నదానానికి సహకరించిన గ్రామ ప్రజలకు,అన్న ప్రసాదం స్వీకరించడానికి వచ్చిన భక్తులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.అన్న ప్రసాదం స్వీకరించడానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో దోమాల కృష్ణ జడ్జి,బేతాళ భాస్కరరావు,ఇంటి చెల్లారావు ఆలయ కమిటీ సభ్యులు అడబాల శ్రీను,దోమాల రాజా,దేవర దావీదు,శెట్టి పెద్ద సత్తిబాబు,శెట్టి సాంబ మూర్తి, నీలగిరి అప్పోజి,శెట్టి బుజ్జి, ఇంటి తమ్మాజీ,ఎలుబండి శివ,దోమాల అశోక్,నీలగిరి కాశీ, అల్లు లోవ,బస్సా చిట్టిబాబు,ఆకుల పెద్దకాపు గ్రామస్తులు,గ్రామ పెద్దలు, జగనన్న కాలనీ యూత్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అఖండ భూమి

సోమవారం 16- 03 - 2026

# రంజాన్ తోఫాలను అందజేసిన సర్పంచ్ మధు




**ఆలేరు మార్చి 15. (అఖండభూమి న్యూస్):** రంజాన్ పర్వదిన మాసం సందర్భంగా ఆదివారంనాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజీపేట గ్రామంలో ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారం అందజేసిన తోఫాలను గ్రామ సర్పంచ్ కంతి మధు, ఉప సర్పంచ్ దూడల శ్రీధర్, మదర్ డైరీ డైరెక్టర్ బత్తుల నరేందర్ రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం భక్తిశ్రద్ధలతో, మతసామరస్యానికి ప్రతీకంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సుమలత సంతోష్ గౌడ్, మొరిగాడి శ్రీను, దూడల చంద్రశేఖర్, పుట్టల మహేందర్, నారు మల్లయ్య, పెండ్యాల సత్యనారాయణ, గండికోట సంతోష్, మోరిగాడి శ్రీనివాస్, శివశంకర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనార్టీలు, తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న బిక్షమయ్య



**ఆలేరు మార్చి 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని పల్లెపాడు గ్రామం మాజీ సర్పంచ్ కుమార్తె వివాహ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఆత్మకూర్ పట్టణ కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకుని వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. తదనంతరం గుండాల మండలంలోని వెల్మజాల గ్రామం మాజీ సర్పంచ్ సంఘీ బాలకృష్ణ సోదరుడు బాలరాజు కుమారుని వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# వధూవరులను ఆశీర్వదించిన మేడి



**ఆలేరు మారుతి 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ ఉపేంద్రంలో ఆదివారం నాడు ఎంఆర్పిఎస్ నాయకులు నరేష్ మేనకోడలు వివాహ మహోత్సవానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాదిగ యువసేన రాష్ట్ర అధ్యక్షులు మంచాల యాదగిరి, జిల్లా ఇంచార్జి కూరెళ్ళ రమేష్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి ఖైరపాక నాగరాజు మాదిగ, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు సంగి స్వామి మాదిగ, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి బోట్ల శ్రీను మాదిగ, ఆలేరు మండల అధ్యక్షుడు ముద్దేపాక కృష్ణ మాదిగ, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు వడ్లకొండ శ్రీకాంత్ మాదిగ, భువనగిరి మండల అధ్యక్షుడు ఇతికాల బాలరాజు మాదిగ, నాయకులు సంగి దశరథ మాదిగ, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# శీర్షిక: ప్రజా ఐక్యత గీతం



పర్వత శిఖరములపై పలికిన కవితా నాదమది
పృథ్వీ గర్భమంతట పరిమళించి విరజిల్లె;
భాషల గోడలన్నియు భగ్నమగునని బోధించి
భావాల సేతువై మానవ హృదయములను కలిపె.
కులమత భేదముల కలుషిత చీకటిలో
కరుణా కాంతిరేఖలై కవిత వెలుగె;
విభేద వలయముల విరిచి సమత్వ మార్గమున
సామరస్య సుగంధమై సమాజమున పరచె.
పేదవాని నిశ్వాసము, ధనవాని గర్వగీతము
ఒకే రాగమై కలిసిన క్షణమున
సమానత్వ సత్యమై సమాజ గర్భమందు
స్నేహ స్వరమై సర్వలోకమున మార్మోగె.
సరిహద్దు రేఖలతో భూమిని చీల్చిన చేతులకన్నా
స్నేహసూత్రమే శాశ్వతమని కాలమే చెప్పుంది;
మనసుల నదులన్నియు ఒకే సముద్రమై చేరగా
మానవత్వమే జగతికి మహాసంగీతమవుతుంది.
కావున కవిత కేవలం పదాల అలంకారముకాదు---
ప్రజల హృదయాలను కలిపే పవిత్ర జ్యోతి అది;
ప్రపంచ కవితా స్వరమై మార్మోగిన వేళ
ప్రజల ఐక్యత రాగమే భూమికి శాశ్వత గీతమవుతుంది.
రచన: మంజుల పత్తిపాటి
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218

# మోటార్ బైక్ నడిపే ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ కలిగి ఉండాలి


రేపల్లె రూరల్ సిఐ సురేష్ బాబు.

ఎస్ ఐ. టి అనిల్ కుమార్.



**( రేపల్లె నియోజకవర్గం ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** మోటారు బైకులు నడిపే ప్రతి ఒక్క వాహనదారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి ఉండాలని రేపల్లె రూరల్ సిఐ సురేష్ బాబు అన్నారు. ఆదివారం పొన్నపల్లి ,గుల్లపల్లి 216 జాతీయ రహదారిపై వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్మెట్ ధరించకపోవడం వలన కొద్దిపాటి ప్రమాదం జరిగిన ప్రాణాపాయం పరిస్థితి నెలకొంటున్నాయని దానిని నివారించడానికి మోటార్ బైకులు నడిపే ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. అదేవిధంగా వాహందారులు వాహన ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనం నడపరాదని, ముఖ్యంగా మైనారిటీ తీరని యువతీ యువకులు ఎట్టి పరిస్థితిలో వాహనం , నడప కూడదని అటువంటి వారికి వాహనాలు ఇవ్వడం కూడా చట్టరీత్యా నేరమని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎస్ ఐ టి అనిల్ కుమార్, సిబ్బంది, వాహనదారులు, పలువురు పాల్గొన్నారు.

# వయోజనులకు పరీక్షలు



**రౌతులపూడి, మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా వయోజనులు నేర్చుకున్న అక్షరాలు, పాఠాలపై ఆదివారం పరీక్షలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా నిర్వహించిన పరీక్షలను ఏపీవో కాంచన పరిశీలించారు. వెలుగు, ఉపాధి హామీ ద్వారా వాలంటీర్లు 2000 మంది వయోజనులకు అక్షరాలు నేర్పించారు. దీనిపై పరీక్షలు నిర్వహించి వారి సామర్థ్యాన్ని తెలుసుకున్నారు.

# ప్రజల సొమ్ము పటాపంచలు చేసిండు

వాటర్ బిల్లుల వసూలు ఎన్ని లక్షలు...

ఫంక్షన్ హాల్లో దొంగలు పడ్డారా... ఎవరి ఆధీనంలో నడిపించారు.











**రంగారెడ్డి మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నిధులతో నిరుపేదల కోసం ఫంక్షనల్ నిర్మించి చివరికి శిథిలావస్థకు చేర్చారు. ఇలాంటి సంఘటన ఎక్కడ కాదు శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 106 డివిజన్లో మల్టీ స్పెషల్ ఫంక్షన్ హాలును నిర్మించారు. ఐదు సంవత్సరాలు పదవీకాలం పూర్తయ్యేసరికి అద్దాలు కిటికీలు బాత్రూం మొత్తం పగలగొట్టి దొంగలు పడ్డట్టు చేశారు. ఈ సంఘటన తెలుసుకున్న టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రవి యాదవ్ ఆకస్మిక తనిఖీ చేయగా ఇక్కడ జరిగిన యదార్థ సంఘటనలు బట్టబయలు అయ్యాయి. ఇందులో ఏదైనా పెండ్లి. పేరంటాలు జరుపుకుంటే 5000 చెల్లించాలని నిర్ణయించారు. ఎవరో కాదు రాజీవ్ గృహకల్ప వార్డ్ సభ్యురాలిగా ఓ మహిళను కార్పొరేటర్ ఏర్పాటు చేసుకున్నాడు. ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరించి రాజీవ్ గృహకల్పలో నిరుపేదల ఇండ్లను మొత్తం కబ్జా చేసి సొంత ఆస్తుల లాగా ఏర్పాటు చేసుకున్న దానిని మారే బోయిన రవి యాదవ్ బట్ట బయలు చేయడానికి రంగంలోకి దిగాడు. నాకు ఎవ్వరూ అడ్డు లేరు. నేనే మంత్రి నేనే రాజును అన్న చందంగా వ్యవహరించిన మహిళ ఇంతవరకు ఫంక్షన్ హాల్ దుస్థితి తీసుకువచ్చింది. నియోజకవర్గాన్ని మొత్తం రవి యాదవ్ ఇలాంటి సమస్యలపై కొరడా చూపిస్తున్నారు. పేదల ఇండ్లు ఎవడు దోచుకున్న వదిలేదే లేదని. ఎంతటి వారినైనా విడిచిపెట్టనని రవి యాదవ్ మొండి పట్టుపట్టాడు. దీంతో గతంలో పని చేసిన వాళ్లకు గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నట్టు అవుతుంది. ఒక్కొక్క మహిళకు మూడు నుండి ఐదు ఇండ్ల వరకు కబ్జాలకు గురిచేసి విక్రయించుకొని సొమ్ము చేసుకుంటున్నారు. రజాకర్ల జమానాలో వారి పరిపాలన వ్యవస్థ ఎలాగ ఉంటుందో అలాగే మార్చారు. జర్నలిస్టుల ఇండ్లపై 30 మందిని దాడికి కూడా తీసుకువచ్చిన విషయం రవి యాదవ్ దృష్టికి జర్నలిస్టులో తీసుకువచ్చారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన తీవ్రంగా మండిపడ్డారు. అసలు ఎవరు ఆమె ఆమె బయోడేటా కనుక్కోండని అడగగా ఆమె వేరే జిల్లా నివాసి అని తెలుసుకున్నాడు. ఎంత ధైర్యం ఆమెకి ఎలా వచ్చింది? ఎలా కబ్జాలకు గురి చేసిందో పూర్తిగా వివరాలు సేకరించాలన్నారు. వెంటనే ఆమెకు సకల మర్యాదలు చేసి చట్టారీత్య కేసులు పెడతామని హెచ్చరించారు. పాపి రెడ్డి కాలనీ ప్రజలు. తారా నగర్. గోపి నగర్. బీహెచ్ఈఎల్. చందానగర్. డివిజన్లో ప్రజలు రవి యాదవ్ చేస్తున్న సేవలకు సంతోషం వ్యక్తం చేశారు.

# గుడ్ ఫ్రైడే పండుగను పురస్కరించుకొని సమాధుల తోటలో ప్రత్యేక పారిశుధ్య పనులు

పనులు దగ్గర వుండి పర్యవేక్షించిన

శానిటరీ ఇనస్పెక్టర్ ఇస్మాయిల్







**వినుకొండ మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** స్థానిక పురపాలక సంఘం పరిధిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్,వినుకొండ శాసనసభ్యులు.జీవి ఆంజనేయులు మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ ఒ జిల్లా మేజిస్ట్రేట్ డా" కృతిక శుక్ల ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ డా" షేక్ దస్తగిరి సూచనలతో మున్సిపల్ కమిషనర్ కే శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ మరియు రాబోవు గుడ్ ఫ్రైడే పండుగను పురస్కరించుకొని పట్టణంలోని ఏబీఎన్ కాంపౌండ్ నందు గల ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్ట్ సిమెటరి (బరియల్ గ్రౌండ్) నందు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ను నిర్వహించి గుడ్ ఫ్రైడే రోజున ప్రత్యేక ప్రార్థనల కొరకు బరియల్ గ్రౌండ్ కు వచ్చే క్రిస్టియన్ సోదర సోదరీ మణులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సమాధుల వద్ద పెరిగిన పిచ్చి చెట్లు, కంప, చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగినదని శానిటరీ ఇనస్పెక్టర్ ఇస్మాయిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో (ఏ.ఐ.ఐ.ఎల్.ఎస్ జీ.) డిస్టిక్ కో ఆర్డినేటర్ శివ పార్వతి, తెలుగు ఇమ్మానుయేలు బాప్టిస్ట్ చర్చ్ కమిటీ సభ్యులు. సానిటరీ సెక్రటరీ,మేస్త్రి పారిశుధ్య కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

# నేరాలకు స్వస్తి పలకాలి.. లేదంటే నగరం నుంచి బహిష్కరణే!

చిలకలూరిపేట రౌడీ షీటర్లకు అర్బన్ సీఐ పి. రమేష్ హెచ్చరిక.

శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం



**చిలకలూరిపేట మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల ప్రవర్తనపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో ఆదివారం నాడు ,పోలీసు స్టేషన్లో పట్టణ సీఐ పి. రమేష్ రౌడీ షీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేలా ఈ చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

**నేరాలకు పాల్పడితే 'పీడీ యాక్ట్' తప్పదు...**

ఈ సందర్భంగా సీఐ రమేష్ రౌడీ షీటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ పాత నేరస్తుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని స్పష్టం చేశారు. ఎవరైనా గొడవలకు దిగినా లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నేర స్వభావాన్ని మార్చుకోని వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడమే కాకుండా, పట్టణ బహిష్కరణ చేసేందుకు కూడా వెనుకాడబోమని ఘాటుగా హెచ్చరించారు.

**మంచి మార్గంలో బతకాలని సూచన!**

గతాన్ని వదిలిపెట్టి, సమాజంలో గౌరవప్రదంగా బతకాలని సీఐ సూచించారు. ఏదైనా పనులు చేసుకుంటూ కుటుంబంతో ప్రశాంతంగా జీవించాలని, మళ్లీ నేరాల బాట పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. చట్టవ్యతిరేక పనులకు పాల్పడే వారి పట్ల పోలీసులు అత్యంత కఠినంగా వ్యవహరిస్తారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# జేజే హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం

200మందికి సేవలందించిన డాక్టర్ ప్రదీప్ కుమార్



**రౌతులపూడి( మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి, మండలంలోని ఎన్. ఎన్. పట్నం లో మేము సైతం సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో తునికి చెందిన జె. జె.హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరములో ఆర్థోపెడిక్ వైద్యులు ప్రదీప్ కుమార్ 200 మంది కి బిపి, షుగర్, బోన్ డెన్సిటీ పరీక్షలు నిర్వహించి వైద్య సహాయం అందించారు. మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ ని సాలువా కప్పి, మెమెంటో ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సేవా సంఘం గ్రూప్ సభ్యులు, గ్రామ పెద్దలు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు పదో తరగతి ఎగ్జామ్ మెటీరియల్ పంపిణి



**మాచవరం మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** సోమవారం జరగనున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని మాచవరం లూథరన్ చర్చి ఫాదర్ ప్రభాకర్ అన్నారు. ఆదివారం చర్చిలో విద్యార్థులకు అలాగే ఎగ్జామ్ మెటీరియల్ కు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా ఖాదర్ ప్రభాకర్ ఆశీర్వదించారు అనంతరం విద్యార్థులకు పదో తరగతి ఎగ్జామ్ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ అమ్మ సోనీ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

# భౌతికాయనికి నివాళ్ళు అర్పించిన...!!

నందికొట్కూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,డా,దార.సుధీర్...!!



**నందికొట్కూరు మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం ప్రెసిడెంట్ దండు.చంద్రమౌళి కుటుంబ పెద్ద అయినా దండు.బాలభాగ్యం మరణించిన విషయం తెలుసుకున్న నందికొట్కూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ ధారా.సుధీర్ అక్కడికి వెళ్లి కుటుంబాని పరామర్శించి,భౌతిక గాయానికి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నాయకులకు,కార్యకర్తలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.అనంతరం పగిడ్యాల మేజర్ గ్రామ సర్పంచ్ పెరుమళ్ళ.శేషన్న చేతుల మీదుగా వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పగిడ్యాల గ్రామం సర్పంచ్ పెరుమాల.శేషన్న మాట్లాడుతూ దండు.చంద్రమౌళి కుటుంబానికి పార్టీ పరంగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ సర్పంచ్ పెరు మాల.శేషన్న పెరుమాల.సుధాకర్ పాలమరి.శేషన్న మొదలగువారు పాల్గొనడం జరిగింది.

# వేలంకలో ఘనంగా భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**కిర్లంపూడి మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో జిల్లా ఉపాధ్యక్షుడు నీలగిరి చిట్టిబాబు ఆధ్వర్యంలో భారతీయ కిసాన్ సంఘ్ (బి కె ఎస్) ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది.ఈకార్యక్రమంలో సంఘ జెండా ఆవిష్కరించారు.అనంతరం సంఘ్ వ్యవస్థాపకుల దత్తోపంత్ ఠేంగ్డేజీ మరియు రైతుల ఆరాధ దైవం భగవాన్ బలరాముడు,భారతమాత చిత్ర పటాలకు పూజలు నిర్వహించారు.అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు రాసంశెట్టి రాజా,కోశాధికారి కంపరపు నాగేశ్వరరావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యల్లపు సూర్యనారాయణ,బికెఎస్ ఆవిర్భావ విశేషాలు వివరించారు.ఈ కార్యక్రమంలో నీలగిరి కాశీ,భేతాళ భాస్కరరావు,నీలగిరి గణేష్,దోమాల జడ్జి,శెట్టి చిన సత్తిబాబు,బస్వా చిట్టిబాబు,దోమాల చినబాబు ఇంకా పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బీసీ నాయకుడు దివి రాంబాబు త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు.

డిసి చైర్మన్ ఎం ఆర్ కె మూర్తి.



**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి, మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు, మాజీ ఆప్కో డైరెక్టర్ ,పార్టీ సీనియర్ నాయకుడు దివి రాంబాబు ఆరోగ్యంతో తిరిగి రావాలని చెరుకుపల్లి గ్రామదేవత శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారికి పార్టీ నాయకులు ఆదివారం విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గత నెలలో తీవ్ర అనారోగ్యం కారణంగా గుంటూరు ప్రైవేటు వైద్యశాలకు తరలించిన ఆయనకి ప్రత్యేక వైద్య నిపుణులతో సర్జరీలు చేయించారు. ప్రస్తుతం రాంబాబు ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నట్లు డి సి చైర్మన్ ఎం ఆర్ కె మూర్తి అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లాది రామకృష్ణ, రావూరి ఆంజనేయులు, కందుల వెంకటేశ్వరరావు ,దివి శ్రీనివాసరావు, మొఖమాటం శ్రీనివాసరావు, సొంటి సుబ్బయ్య,నాగల పున్నారావు, సంపత్ బాబు, విశ్వం శెట్టి శ్రీనివాసరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొలుగొండ మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

-613 మంది విద్యార్థులు హాజరు -- మూడు కేంద్రాల్లో పరీక్షలు

-నేటి నుండి పగడ్బందీగా పరీక్షలు నిర్వహణ

- ఎంఈఓ సత్యనారాయణ



**గొలుగొండ మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలో నేటి నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 గంటల వరకు నిర్వహించనున్న ఈ పరీక్షల కోసం అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. పరీక్షల సన్నద్ధతపై మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో) ఓ. సత్యనారాయణ వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది మండల వ్యాప్తంగా మొత్తం 613 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలల నుంచి 564 మంది, ప్రైవేట్ పాఠశాలల నుంచి 49 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షా కేంద్రాల వారీగా చూస్తే ఏ.ఎల్.పురం హైస్కూల్లో 190 మంది, గొలుగొండ ఏపీ రెసిడెన్షియల్ హైస్కూల్లో 250 మంది, చీడిగుమ్మల హైస్కూల్లో 173 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, వెలుతురు వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఎంఈవో తెలిపారు. విద్యార్థులు ఎటువంటి మానసిక ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే నిర్దేశిత సమయం కంటే ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

# భారత్‌లో వన్‌ప్లస్ 13 సిరీస్ ఫోన్లు లాంచ్ ఇవీ స్పెషిఫికేషన్స్



టెక్ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వన్ ప్లస్ 13 ఫోన్‌ను భారత్‌లోకి వచ్చేశాయి. మంగళవారం నిర్వహించిన వింటర్ లాంచ్ ఈవెంట్‌లో తన ఫ్లాగ్ షిప్ ఫోన్ వన్‌ప్లస్ 13 ను సంస్థ గ్రాండ్‌గా లాంచ్ చేసింది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్‌తో వచ్చిన తొలి స్మార్ట్ ఫోన్ ఇది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.82 అంగుళాల క్వాడ్ హెచ్డీం అమోలెడ్ స్క్రీన్ (1440 3168 పిక్సెల్స్) కలిగి ఉంటుంది. 4500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తుంది. 32 ఎంపీ సెల్ఫీ కెమెరా, వెనుకవైపు 50 ఎంపీ, 50 ఎంపీ అల్ట్రావైడ్, 50 ఎంపీ ట్రైప్రిజమ్ టెలిఫొటో కెమెరాలు ఉన్నాయి. 6000 ఎంఏహెచ్ బ్యాటరీతో 100 వాట్ సూపర్‌వూక్ ఫాస్ట్ ఛార్జింగ్, 50 వాట్ వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్ట్ చేస్తుంది. వన్‌ప్లస్ 13 ఫోన్ 12%+దీ =ూవీ ం 256+దీ% స్టోరేజ్ వేరియంట్ ప్రారంభ ధర రూ.69,999, 16%+దీ ం 512+దీ% స్టోరేజ్ మోడల్ ధర రూ.76,999గా నిర్ణయించారు. ఇక 24 ధర రూ.89,999గా ఉంది. ఈ ఫోన్లు అమెజాన్ సహా ఇతర ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌లో జనవరి 10 నుంచి ఈ ఫోన్లు అందుబాటులోకి రానున్నాయి. ఇక ఐసీఐసీఐ బ్యాంక్ కార్డ్ ద్వారా రూ.5 వేలు ఆఫర్ పొందొచ్చు. అదేవిధంగా రూ.7వేల వరకూ అదనపు ఎక్స్ఛేంజ్ ఆఫర్లు కూడా ఉన్నాయి.

# మహీంద్రా ఈవీ వచ్చేసింది

**గరిష్ఠ ధర రూ.30.50 లక్షలు**



మహీంద్రా అండ్ మహీంద్రా.. మార్కెట్లోకి సరికొత్త ఈవీలను పరిచయం చేసింది. వీటిలో బీఈ6, ఎక్స్‌వీ 9ఈ పేర్లతో విడుదల చేసిన ఈ కార్లు రూ.18.9 లక్షల నుంచి రూ.30.5 లక్షల గరిష్ఠ స్థాయిలో లభించనున్నాయి. వీటిలో బీఈ6 సింగిల్ చార్జింగ్‌తో 682 కిలోమీటర్లు ప్రయాణించనుండగా, ఎక్స్ఈవీ 9ఈ ఫీచర్ కలిగిన మాడల్ 656 కిలోమీటర్లు ప్రయాణించనున్నదని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. భద్రత ప్రమాణాలు మెరుగుపరచడంలో భాగంగా ఈ కారులో తొమ్మిది ఎయిర్‌బ్యాగ్‌లు 12.3 ఇంచుల టచ్‌స్క్రీన్ వంటి అధునాతన ఫీచర్స్‌తో తీర్చిదిద్దింది. 175 కిలోవాట్ల డీసీ ఫాస్ట్ చార్జింగ్‌తో కేవలం 20 నిమిషాల్లోనే 80 శాతం బ్యాటరీ రీచార్జికానున్నది. బీవైడీ ఆటో 3, టాటా హారియర్ ఈవీ, టాటా సఫారీ ఈవీలకు పోటీగా సంస్థ ఈ వాహనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది

# మైక్రోసాఫ్ట్ 3 బిలియన్ డాలర్ల పెట్టుబడి

**2030 నాటికి కోటి మందికి ఏఐలో శిక్షణ**

**కంపెనీ చైర్మన్, సీఈవో సత్య నాదెళ్ల వెల్లడి**



మైక్రోసాఫ్ట్..భారత్‌లో క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సును విస్తరించడానికి 3 బిలియన్ డాలర్లు(రూ.25 వేల కోట్లకు పైగా) పెట్టుబడులు పెట్టబోతున్నట్లు కంపెనీ చైర్మన్, సీఈవో సత్య నాదెళ్ల ప్రకటించారు. అలాగే 2030 నాటికి కోటి మందికి కృత్రిమ మేధస్సుపై శిక్షణ ఇవ్వనున్నట్లు బెంగళూరులో జరుగుతున్న కార్యక్రమంలో వెల్లడించారు. ఈ భారీ పెట్టుబడులతో ఏఐ ఆవిష్కరణలకు మరింత ఊతమివ్వనున్నదన్న ఆయన..ఎప్పటిలోగా పెట్టుబడులు పెడుతారనే విషయాన్ని స్పష్టంచేయలేదు. ప్రస్తుతం మైక్రోసాఫ్ట్..అజూరు బ్రాండ్‌తో క్లౌడ్ కంప్యూటింగ్ సేవలు అందిస్తున్నది. భారత్‌లో భవిష్యత్తులో ఏఐ నిపుణుల అవసరం పెద్ద సంఖ్యలో ఉంటుందని, కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడానికి యువత సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఇతర దేశాలతో పోలిస్తే భారత్ అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్నదన్నారు. దేశవ్యాప్తంగా వరల్డ్‌క్లాస్ ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేయడానికి సంస్థ సిద్ధంగా ఉన్నదని, దీంతో పరిశోధన రంగం పూర్తిగా మారిపోతున్నదని చెప్పారు.

# 17 నుంచి ఆటో పండుగ




వాహన పండుగ మళ్లీ వచ్చేసింది. ప్రతియేడాది ఢిల్లీ వేదికగా జరిగే ఈ వేడుక ఈసారి ఈ నెల 17 నుంచి 22 వరకు ఆరు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో భాగంగా జరుగుతున్న ఈ ఆటో ఎక్స్‌పోలో పలు ఆటోమొబైల్ సంస్థలు 40కి పైగా నూతన వాహనాలను విడుదల చేయడానికి సిద్ధమవుతున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ విమల్ ఆనంద్ తెలిపారు. ఈసారి భారత్ మండపంతోపాటు యశోభూమి(ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్-ద్వార్కా), ఇండియా ఎక్స్‌పో సెంటర్ అండ్ మార్ట్, గ్రేటర్ నోయిడాలో జరుగుతున్నట్లు చెప్పారు. ఈసారి జరుగుతున్న ఆటో షోలో బ్యాటరీలు, టైర్లు కూడా ప్రదర్శించనున్నారు.

# జీడీపీ 6.4 శాతమే!



**2024-25లో అంచనాలను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం గత నాలుగేండ్లలో ఇదే కనిష్ఠ స్థాయి..**

దేశ ఆర్థిక రంగానికి బీటలుపడుతున్నాయా! ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తున్నది. ప్రపంచంలో అత్యంత వేగవంతమైన వృద్ధిని నమో దు చేసుకుంటున్నదని భారతేనని నరేంద్ర మోదీ సర్కార్ చేస్తున్న ప్రచారం అంతావుత్తదేనని తేలిపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ వృద్ధిరేటు 6.4 శాతానికి పరిమితంకానున్నదని స్వయంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. కరోనా తర్వాత ఇదే కనిష్ఠ స్థాయి వృద్ధిరేటు కానున్నదని అంచనా. తయారీ, సేవల రంగాలు నిరాశాజనక పనితీరు కనబర్చడం వల్లనే వృద్ధి మందగిస్తున్నదని నివేదికలో వెల్లడించింది. కరోనా దెబ్బకు 2020-21లో దేశ వృద్ధిరేటు మైనస్ 5.8 శాతంగా నమోదైన విషయం తెలిసిందే.

**ముందస్తు అంచనా ఇదే తొలిసారి..**

దేశ వృద్ధిరేటు అంచనాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. గతంలో ఎప్పుడూ ముందస్తు అంచనాలను విడుదల చేయలేదు. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిజర్వు బ్యాంక్ అంచనావేసిన 6.6 శాతం కంటే ఇది తక్కువగా ఉన్నది. అలాగే ఆర్థిక మంత్రిత్వశాఖ కూడా 6.5 శాతం నుంచి 7 శాతంగా ఉంటుందని అంచనాను వెల్లడించాయి. వచ్చే నెల 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న సార్వత్రిక బడ్జెట్ కంటే ముందు విడుదలైన ఈ ముందస్తు జీడీపీ అంచనాలు ఉపయోగపడనున్నాయి. తయారీ రంగ వృద్ధి 9.9 శాతం నుంచి 5.3 శాతానికి పడిపోనున్నదని ఈ అంచనాల్లో పేర్కొంది. అలాగే ట్రేడ్, హోటళ్లు, రవాణా, కమ్యూనికేషన్ రంగాలు కలుపుకొని 5.8 శాతం వృద్ధిని సాధించనున్నాయని వెల్లడించింది. మరోవైపు, వ్యవసాయ రంగం 3.8 శాతం వృద్ధిని నమోదు చేసుకోనున్నదని అంచనా. దేశ జీడీపీ 2024-25లో రూ.324.11 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. 2023-24లో రూ.295.36 లక్షల కోట్లుగా ఉన్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆశించిన స్థాయిలో నమోదు చేసుకోనున్న వృద్ధి.. వచ్చే ఏడాది మాత్రం అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు తీవ్రస్థాయిలో ప్రభావం చూపనున్నాయి.

| సంవత్సరం | వృద్ధిరేటు(శాతంలో) |
|---|---|
| 2020-21 | -5.8 |
| 2021-22 | 9.7 |
| 2022-23 | 7 |
| 2023-24 | 8.2 |

# 13 నుంచి అమెజాన్ గ్రేట్ రిపబ్లిక్ డే సేల్స్ ఇవీ ఆఫర్లు డిస్కౌంట్లు

ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ కొత్త ఏడాదిలో ఈ నెల 13 నుంచి గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ ప్రారంభించనున్నది. సాధారణ కస్టమర్లకు అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి, అమెజాన్ ప్రైమ్ మెంబర్లకు ఒకరోజు ముందు 12 గంటల ముందే అంటే 11వ తేదీ అర్ధరాత్రి తర్వాత ఆఫర్లు అందుబాటులోకి వస్తాయి. ఈ నెల 19వరకూ అమెజాన్ గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ కొనసాగుతుంది. ఎస్బీఐ క్రెడిట్ కార్డులతో కొనుగోళ్లపై పదిశాతం డిస్కౌంట్ అందిస్తుంది. ఈఎంఐ లావాదేవీలపైనా డిస్కౌంట్ పొందొచ్చు. ఐసీఐసీఐ అమెజాన్ పే క్రెడిట్ కార్డుమీద ఐదు శాతం రాయితీ లభిస్తుంది. పాత స్మార్ట్ ఫోన్ల ఎక్స్ఛేంజ్ ఆఫర్ కింద రూ.45 వేల వరకూ, లాప్ టాప్‌ల మీద రూ.7,000, స్మార్ట్ టీవీల మీద రూ.5,500, గృహోపకరణాలపై రూ.15 వేల వరకూ డిస్కౌంట్లు లభిస్తాయి. కొన్ని ఉత్పత్తులపై 75 శాతం వరకూ డిస్కౌంట్ లభిస్తుంది. స్మార్ట్ టీవీలు, ప్రొజెక్టర్లపై 65 శాతం, మొబైల్ ఫోన్లు-వాటి యాక్సెసరీలపై 40 శాతం రాయితీ లభిస్తుంది. స్మార్ట్ ఫోన్లలో ఆపిల్, ఐక్యూ, వన్‌ప్లస్, శాంసంగ్, రియల్‌మీ, రెడ్‌మీ సంస్థల స్మార్ట్ ఫోన్లపై ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. వన్‌ప్లస్ నార్డ్ 4 సీఈ, వన్ ప్లస్ నార్డ్ సీఈ 4 లైట్ ఫోన్లపై ఆఫర్లు లభిస్తాయని అమెజాన్ తెలిపింది. వన్ ప్లస్ 13, వన్ ప్లస్ 13ఆర్ ఫోన్లు కూడా ఈ సేల్‌లోనే విక్రయిస్తారు. అమెజాన్ ఫైర్ టీవీ స్టిక్ లైట్ రూ.2,599, ఎకో పాప్‌పై రూ.3949, ఎకో ఫోర్త్ జెన్ పై రూ.7549, ఎకో షో 8లపై నుంచి రూ.9,999 డిస్కౌంట్ లభిస్తుంది. ఆపిల్ వాచ్ ఎస్ఈ (సెకండ్ జెన్) రూ.24,900లకు బదులు రూ.19,999లకు లభిస్తుంది. గతేడాది ఆవిష్కరించిన లెనెవో టాబ్ ప్లస్ రూ.22,999 నుంచి రూ.18,999లకే సొంతం చేసుకోవచ్చు.




# ఉగాది బ్రహ్మోత్సవాలకు సుమారు 1800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు...!!

**ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు...!!**

**కమాండ్ కంట్రోల్ ద్వారా పరిస్థితిని పర్యవేక్షించాలి...!!**

**భక్తులకు అసౌకర్యం కలగకుండా విధులు నిర్వహించాలి...!!**

**భక్తులు సంయమనం పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలి...!!**

**నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్.. ఐ.పీ.ఎస్**



**నందికొట్కూరు మార్చి 15 (అఖండ భూమి న్యూస్):**నంద్యాల జిల్లాలో శ్రీశైల క్షేత్రం నందు సోమవారం నుండి ఉగాది బ్రహ్మోత్సవాలు జరగనున్న సందర్భంగా బందోబస్తు నిమిత్తం వచ్చిన సెక్టర్ అధికారులతో( సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి నుండి డీఎస్పీ స్థాయి వరకు) సమావేశం ఏర్పాటు చేసి బందోబస్తులో చేయవలసిన విధులపై నంద్యాల లిజిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐ.పీ.ఎస్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బందోబస్తుకు వచ్చిన సిబ్బందిని ఎనిమిది సెక్టార్లుగా విభజించడం జరిగిందని,ప్రతి సెక్టార్ కు ఒక ఉన్నతాధికారిని నియమించి నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు.శ్రీశైలం నందు ట్రాఫిక్ సమస్యను అధిగమించుటకు మొబైల్ వాహనాలను ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం 24/7 శ్రీశైలం క్షేత్రం చుట్టూ తిరుగుతూ ట్రాఫిక్ క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు.శ్రీశైల క్షేత్రం నందు వాహనాలు, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలను గుర్తించి ట్రాఫిక్ పాయింట్లను ఏర్పాటు చేయడంతో పాటు సరిపడా సిబ్బందిని నియమించడం జరిగింది అన్నారు.వివిధ రాష్ట్రాల నుంచి శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులు వారి వాహనాలను ఇతరులకు ఇబ్బంది కలిగేలా రోడ్డుపైన పార్కింగ్ చెయ్యరాదు అన్నారు.పోలీసుల సూచనల మేరకు రింగురోడ్డు వెనకాల గల మరియు ఆర్టీసీ బస్టాండ్ వెనక పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేసుకోవాలి అన్నారు.కంట్రోల్ రూమ్ ద్వారా భక్తుల రద్దీని మరియు వాహనాల రద్దీని నిరంతరం పర్యవేక్షణ చేస్తూ క్రమబద్ధీకరించేలా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి అన్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో దర్శనాలు చేసుకునేలా విధులు నిర్వహించాలని అధికారులకు మార్గ నిర్దేశం చేయడం జరిగింది.క్యూలైన్ కంపార్ట్మెంట్లోని భక్తులు సంయమనం పాటిస్తూ పోలీసు వారి సూచనలను అనుసరించి సురక్షితంగా దైవదర్శనం చేసుకోవాలిఅన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు,ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ బందోబస్తుకు వచ్చిన అధికారులు పాల్గొన్నారు.

# SBI మొర్జంపాడు బ్రాంచ్ ని ప్రారంభించిన మచిలీపట్నం ఎంపీ బాలశౌరి


**ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి. ఎంపీ బాలశౌరి**



**మాచవరం మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** బ్యాంకు ఖాతాదారులకు ఎస్బిఐ మెరుగైన సేవలు అందించాలని మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి అన్నారు. ఆదివారం మాచవరం మండలం మొర్జంపాడు లో ఎస్బిఐ మొర్జంపాడు శాఖ బ్యాంకు బ్రాంచ్ ను ఆయన ప్రారంభించారు. ముందుగా ఎంపీ వల్లభనేని బాలశౌరి స్వగ్రామం మాచవరం మండలం మొర్జంపాడు కావడంతో గ్రామస్తులందరూ భారీగా చేరుకొని ఎంపీ బాల శౌరి కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మొర్జంపాడులో ఏర్పాటు చేయటం తమ గ్రామ చిరకాల కోరికని ఇలాంటి కోరికను తమ గ్రామానికి చెందిన ఒక ఎంపీ వల్లభనేని బాలశివరీ కేంద్రంతో మాట్లాడి అలాగే బ్యాంకు అధికారులతో చర్చలు జరిపి తమ గ్రామంలో ఏదైనా ఒక మంచి పని చేయాలని సంకల్పంతో ఏకంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మొర్జంపాడు శాఖ శాఖ బ్రాంచ్ ని ప్రారంభించారు దీంతో గ్రామస్తులు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికీ మాచవరం మండలంలో ఇండియన్ బ్యాంక్ సొసైటీ బ్యాంకులు మాత్రమే ఉన్నాయి ఇప్పుడు కొత్తగా మోర్జంపాడులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రారంభం కావడంతో మండల ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే తమ సిబ్బంది ఖాతాదారులకు అందుబాటులో ఉండి అన్ని సేవలు కొనసాగిస్తారని ఎస్బిఐ మేనేజర్ అమర రామ మోహన్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఉద్యోగులు మొర్జంపాడు గ్రామస్తులు పిడుగురాళ్ల ప్రముఖ డాక్టర్ అంజిరెడ్డి జిలుగు నరసింహారెడ్డి దారం లక్ష్మిరెడ్డి పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు

# రంజాన్ పండుగ సందర్భంగా మౌలానాలుడమౌజన్ లకు బట్టలు పంపిణీ

**శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్**



**ఎర్రగొండపాలెం మార్చి 15 (అఖండ భూమి న్యూస్):** ఆదివారం రోజు యర్రగొండపాలెం పట్టణంలోని ఉట్ల స్తంభాల బజారులోని మూసా మసీదులో యర్రగొండపాలెం పట్టణ మౌలానాలుడమౌజన్ లకి రంజాన్ పండగ సందర్భంగా బట్టలు పంపిణీ చేసిన యర్రగొండపాలెం నియోజకవర్గం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ మరియు మండల వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559